# గొంగూరు గ్యాస్ గోదాం వద్ద బారులు

- తెల్లవారుజాము నుండి పడిగాపులు

-లభించని గ్యాస్ సిలిండర్లు, ఆగ్రహంతో వినియోగదారులు



10 పేజీలో



ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

గురువారం 16-04-2026 పేజీలు : 16

# భానుడి భగభగ....

-నిర్మానుష్యంగా మారిన క్యాతనపల్లి ప్రధాన కూడళ్లు



మందమర్రి,ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర) భానుడి ప్రతాపంతో మండలకేంద్రం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడళు నిర్మానుష్యంగా మారాయి.రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. మధ్యాహ్నం వేళ సూర్యుడు ప్రతాపం చూపిస్తుండటంతో ప్రధాన కూడళ్లు, వీధులన్నీ జన సంచారం లేక వెలవెలబోతున్నాయి.బుధవారం మున్సిపాలిటీ పరిధిలో అత్యంత రద్దీగా ఉండే బి-జోన్ సెంటర్ ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా మారింది.సాధారణంగా వ్యాపార లావాదేవీలు, ప్రయాణికులతో కిటకిటలాడే ఈ ప్రాంతం మధ్యాహ్నం సమయంలో కర్ఫ్యూను తలపించింది.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి



4 పేజీలో...

# రోడ్డు భద్రతపై నిర్లక్ష్యం చేయొద్దు

- నిజామాబాద్ బస్ స్టాండ్ నిర్మాణం చేపట్టాలి..

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా..

నిజామాబాద్ ఏప్రిల్ 15 :( విజన్ ఆంధ్ర ) రోడ్డు భద్రతపై నిర్లక్ష్యం చేయకుండా నిబంధనలు పాటించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సుగుణ గార్డెన్ లో " అర్రైవ్.. అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశంలో జరుగుతున్న మొత్తం ప్రమాదంలో 45 శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలే జరుగుతున్నాయని పేర్కొన్నారు. రహదారులపై సూచించిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనలు అన్ని తెలిసినా..నిర్లక్ష్యం కారణంగానే అధిక ప్రమాదాలు జరుగుతాయన్నారు. నిజామాబాద్ బస్టాండు ప్రయాణికుల తాకిడికి అనుగుణంగా



నిర్మించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా వినతి పత్రం అందజేశారు. వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. దీంతో మంత్రి స్పందిస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్టీసీ ఆర్ ఎం కు సమస్యపై దృష్టి సారించాలని సూచించారు.

# జర్మనీలో ఉద్యోగావకాశాలు

- యువతకు మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపు



మందమర్రి, ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర) విదేశాల్లో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ యువతకు రాష్ట్ర ప్రభుత్వం టాంకామ్ ద్వారా అద్భుత అవకాశాలు కల్పిస్తోందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.బుధవారం మంచిర్యాలలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కీలక విషయాలను వెల్లడించారు.జర్మనీలో ఏటా 5 లక్షల ఉద్యోగాల అవసరం ఉందని, భారతీయుల కోసం ఆ దేశం ఏటా 90 వేల వీసాలు జారీ చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఏటీసీల ద్వారా రూ. 4,000 కోట్ల వ్యయం ఖర్చు చేస్తుందని, 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. టాంకామ్ ద్వారా కేవలం నాలుగు నెలల్లోనే జర్మన్ భాషా శిక్షణ అందిస్తామని, ప్రైవేట్ ఏజెన్సీల మోసాలకు గురికావద్దని తెలిపారు. విదేశాల్లో నెలకు రూ. 2 లక్షలకు పైగా జీతం పొందే అవకాశం ఉందని, యువత ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.అలాగే తెలంగాణ గిగ్ వర్కర్స్ యాక్ట్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీల సాధికారతకు బాటలు

- 190 మంది టీచర్లకు సరికొత్త స్మార్ట్‌ఫోన్లు అందజేత


- డిజిటల్ సేవల్లో అంగన్‌వాడీలు ముందంజలో ఉండాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

2 పేజీలో...

# నేడు మండల స్థాయి గ్రామ సభ

- ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్

మునగాల ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు నిర్వహించనున్న మండల స్థాయి గ్రామ సభలో మండల ప్రజలు పాల్గొనాలని ఎంపీడీవో రమేష్ కోరారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలు ముఖ్యమని ఆయన తెలిపారు. గ్రామసభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను తెలియజేయాలని, అధికారులు వాటిని నమోదు చేసి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో రమేష్ తెలిపారు.





## ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఇటీవలే వెలుబడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో గద్వాల టౌన్ 9వ వార్డు రాఘవేంద్ర కాలనీ చెందిన సూర్య ప్రకాష్ కుమార్తె సృజన కోటటట్టం మాణిక్యమ్మ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్లో 985/1000 మార్కులు సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విద్యార్థిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి ప్రభుత్వ రంగంలో మంచి ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు, గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామలింగేశ్వర కాంప్లే, నాయకులు రామకృష్ణ, కొత్త గణేష్,వీరేష్ జగన్,రాజేశు,గణేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సాధికారతకు బాటలు

## - 190 మంది టీచర్లకు సరికొత్త స్మార్ట్‌ఫోన్లు అందజేత

## - డిజిటల్ సేవల్లో అంగన్‌వాడీలు ముందంజలో ఉండాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు, క్షేత్రస్థాయిలో డిజిటల్ సేవలను వేగవంతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా బుధవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేతుల మీదుగా నియోజకవర్గంలోని సుమారు 190 మంది అంగన్‌వాడీ టీచర్లకు నూతన సెల్ ఫోన్లను పంపిణీ చేశారు. సీడీపీవో (జఙూరా) అధికారిణి రేణుక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేసే అంగన్‌వాడీల పనితీరును అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని, ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్‌ఫోన్ల ద్వారా రికార్డుల నిర్వహణను మరింత పారదర్శకంగా మార్చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమ ముఖ్యాంశాలు: పారదర్శకత: యాప్ ద్వారా ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయడం వల్ల డేటా నిర్వహణ సులభతరం అవుతుంది.



త్వరిత సేవలు: లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు త్వరగా చేరేలా ఈ ఫోన్లు దోహదపడతాయి.

ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కృష్ణప్రియ, భాగ్య, జ్యోతి, వరలక్ష్మీలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల కార్యాలయ సిబ్బంది మరియు ఐసీడీఎస్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమకు అత్యాధునిక ఫోన్లను అందించడం పట్ల అంగన్‌వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం రహిత పంచాయతీగా కుర్నపల్లి

## - బెల్ట్ షాపుల యజమానులకు గ్రామస్తుల హెచ్చరిక

చర్ల, ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర): మండలంలోని కుర్నపల్లి పంచాయతీ ప్రజలు సామాజిక మార్పు దిశగా కీలక అడుగు వేశారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న, నిరుపేద కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న నాటు సారా, బెల్ట్ షాపులపై గ్రామస్తులు యుద్ధం ప్రకటించారు. కుర్నపల్లి సర్పంచ్ తిరుపతి రావు నేతృత్వంలో గ్రామస్తులందరూ ఏకమై, మద్యం షాపుల నిర్వాహకులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని కోరుతూ గ్రామ కమిటీ మరియు సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వాహకులకు లిఖితపూర్వక నోటీసులు అందజేశారు. నిబంధనలు అతిక్రమించి గ్రామంలో మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి రావు మాట్లాడుతూ

గ్రామ ప్రజల ఆరోగ్యం, కుటుంబాల శ్రేయస్సు దృష్ట్యా కుర్నపల్లిని మద్యం రహిత గ్రామంగా మార్చాలని నిర్ణయించుకున్నాం. నాటు సారా మరియు బెల్ట్ షాపుల వల్ల యువత పెడదోవ పడుతోంది. ఇప్పటికే బెల్ట్ షాపుల యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఎవరైనా మొండిగా షాపులు నిర్వహిస్తే గ్రామస్తుల సహకారంతో వాటిని అడ్డుకుంటాం. తరలివచ్చిన గ్రామస్తులు

ఈ కార్యక్రమంలో కుర్నపల్లి గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మద్యం మహమ్మారి వల్ల మహిళలు ఎదుర్కొంటున్న



ఇబ్బందులను వివరిస్తూ, గ్రామంలో బెల్ట్ షాపులు పూర్తిగా బంద్ అయ్యే వరకు తమ పోరాటం ఆపమని మహిళా నాయకురాళ్లు నినదించారు,అక్రమ మద్యం, నాటు సారా విక్రయాలపై నిషేధం చెయ్యాలని నిర్వాహకులకు అధికారికంగా నోటీసుల అందజేశారు

యువతను వ్యసనాల నుంచి దూరం చేయడం, కుటుంబాల్లో వెలుగులు నింపడం వంటి

ఈ నిర్ణయం పట్ల చర్ల మండలంలోని ఇతర గ్రామాల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుర్నపల్లి బాటలోనే మరిన్ని గ్రామాలు పయనించాల్సిన అవసరం ఉందని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఉపసర్పంచ్ మడివి శ్రీను వార్డు సంబర్లు శ్యామల అంతరావు. కొమరం బాపనమ్మ ఇర్ప రాజబాబు శ్యామల మాదవి ఇర్ప సమ్మక్క గ్రామ పెద్దలు, కొమురు వెంకటేశ్వర్లు ఇర్ప నరసింహారావు రమేష్ మరియు గ్రామ యూత్ , మహిళ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# దాహార్తిని తీర్చడం మించిన సేవ లేదు

## - ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



## చింతల్‌లో ఘనంగా చలివేంద్రం ప్రారంభం..

## ఏర్పాటు చేసిన మహిళా నేత మెహ్రూన్నిసా బేగం

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): ప్రజల దాహార్తిని తీర్చడం కంటే మించిన సేవ మరొకటి లేదని, చలివేంద్రాల ఏర్పాటు మానవత్వానికి గొప్ప నిదర్శనమని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. బుధవారం చింతల్ డివిజన్ చంద్రానగర్‌లో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు మెహ్రూన్నిసా బేగం స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ప్రజల కోసం సేవా కార్యక్రమాలు అభినందనీయం

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో బాటసారులకు, కార్మికులకు చలివేంద్రాలు ఎంతో ఊరటనిస్తాయన్నారు. సమాజం పట్ల బాధ్యతతో ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మెహ్రూన్నిసా బేగంను ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దేగ కృష్ణమూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ రావు, శ్రీనివాస్ గౌడ్, నర్సింహా గౌడ్, శంకర్ గౌడ్, సదానంద్, అల్లా భక్షు, రాజు, కొండా శ్రీను, శ్రీశైలం యాదవ్, ఖలీల్, మురళీ, ఆదినారాయణ, బస్వరాజు, ప్రకాష్ గుప్తా, అల్లావుద్దీన్, రెడ్డి పద్మ, కరుణా భాయి తదితరులు పాల్గొన్నారు.

# జంతువుల్లో సైతం సర్జికల్ స్టాప్లర్ పిన్స్

## - కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల లో తొలిసారిగా ప్రయోగం.

## -సురక్షితం, సులభతరం సమయం, శ్రమ, మత్తు ఆదా

## - అసిస్టెంట్ డైరెక్టర్ డా .పి.పెంటయ్య.

కోదాడ , ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో గేదె అరల పొట్టకి నిర్వహించిన శస్త్ర చికిత్సలో చర్మానికి జంతువుల్లో తొలిసారిగా సర్జికల్ స్టాప్లర్ పిన్నులను ఉపయోగించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. పౌర వైద్యంలో చాలాకాలం నుండి వాడకంలో ఉన్న ఈ పిన్నులను జంతువుల్లో వాడటం వలన అనేక లాభాలు ఉన్నాయన్నారు. ఆపరేషన్లలో మాములుగా నైలాన్, కాటన్, అక్రిల్ వంటి దారాలతో చర్మం కుట్లు వేస్తామని , ఒక్కోసారి వైద్యులకు సైతం సూది గాయాలవుతాయని, చర్మానికి ఎక్కువ సూది పోట్లు, దారం తెగిపోయే అవకాశం గాయం మానడానికి ఎక్కువ సమయం తో పాటు గాయం పరిమాణం బట్టి కుట్లకు ఎక్కువ సమయం పడుతుంది అన్నారు. అదే సర్జికల్ స్టాప్లర్ పిన్నులు స్టెయిన్లెస్ స్టీల్ తో తయారై సురక్షితమైనవిగా ఉండడమే కాక, క్షణాల్లో గాయాన్ని మూసివేయవచ్చని, అన్ని ఒకే మాదిరిగా పటుత్వంగా ఉండి గాయం విడిపోకుండా ఉంటుందని, త్వరగా మానడానికి ఉపయోగపడుతుంది అన్నారు. చిలుకూరు మండల కేంద్రానికి చెందిన రైతు పాడిగేదే 45 రోజులుగా అజీర్తితో బాధపడుతుండగా ఈరోజు కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో పొట్ట శస్త్ర ద్వారా పొట్టలోని గ్యాస్ పట్టిన కసరు తొలగించి , పొట్ట శుభ్రపరిచి, ఆపరేషన్ గాయాన్ని మూసివేయడానికి చర్మానికి ఈ సర్జికల్ స్టాప్లర్ పిన్స్ వేశామని అన్నారు . మాములుగా 15 నుండి 20 నిమిషాలు పట్టే ఈ కుట్ల సమయం పిన్నులతో అర నిమిషం లో పూర్తవ్వడం తో , చాలా సమయం ఆదా తో పాటు పశువుకి బాధ , మత్తు ఔషధాలను తగ్గించగలిగామని , వైద్యులకు గాయాలయ్యే అవకాశమే లేదని అన్నారు . ఇన్ని మంచి లాభాలు ఉన్న ఈ పిన్నులనే ఇకనుండి శస్త్రచికిత్సల్లో వాడతామని తెలిపారు శస్త్ర చికిత్సలో సిబ్బంది చంద్రకళ, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

# దంతదద

నస్పూర్, మార్చి 04, విజన్ ఆంధ్ర : మంచి ర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ కు చెందిన 16 సంవత్స రాల నిఖిల్ అనుకోకుండా పాఠశాలలో పెన్ క్యాప్‌ను మింగడం జరిగింది. అది కాస్త గొంతులో ఇరుక్కపోయి శ్వాసకు ఇబ్బంది కలగడంతో పాఠశాల సిబ్బంది నిఖిల్ తల్లిదండ్రులకు తెలియజేయగా ఉటావుటిన మంచిర్యాల లోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ కి తీసుకువెళ్లారు. నిఖిల్ ని పరీక్షించిన డాక్టర్ ఎండోస్కోపీ ద్వారా గొంతులో ఇరుక్కున్న పెన్ క్యాప్ ను అత్యంత చక చక్యంగా బయటకు తీయడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకొని డాక్టర్ నవీన్ ఆడెపు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ ఆడెపు మాట్లాడుతూ... గొంతులో పెట్టుకుని ఎటువంటి వస్తువులతో ఆటలు ఆడ కూడదని, అది ప్రాణానికే ముప్పు అని పిల్లల దగ్గర ఎటువంటి అపాయకరమైన వస్తువులు ఉంచకూడదని తల్లిదండ్రులకు డాక్టర్ సూచన చేశారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి కార్పొరేట్ హాస్పిటల్ లో జరిగే ఖరీదైన వైద్యం, ఇప్పుడు మన మంచిర్యాల లోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ లో తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు ఆర్థిక భారం పడకుండా దొరుకుతుందని ఆయన అన్నారు.

# నేడు రైతు వేదికలో సంక్షేమ పథకాలపై భారీ సమావేశం!



పెన్‌పహాడ్, ఏప్రిల్ 15( విజన్ ఆంధ్ర) ప్రభుత్వ సంక్షేమ పథకాలే లక్ష్యంగా పెన్‌పహాడ్ మండలంలో అధికార యంత్రాంగం కదిలివస్తోంది. 'ప్రజల సంక్షేమమే – ప్రభుత్వ ధ్యేయం' అనే నినాదంతో నేడు గురువారం ఉదయం 9:00 గంటలకు పెన్ పహాడ్ రైతు వేదికలో మండల స్థాయి 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సమావేశాన్ని నిర్వహించనున్నారు. ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో ప్రస్తుతం కొనసాగుతున్న రైతు భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి వంటి 11 రకాల పథకాలతో పాటు, రాబోయే రోజుల్లో అమలు చేయబోయే అల్పాహార పథకం, కుటుంబ బీమా వంటి కీలక అంశాలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎంపీడీఓ ఎ.జానయ్య దిశానిర్దేశం చేయనున్నారు. అర్హత ఉన్న ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు చేరాలన్నదే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

# పేదల సొంతింటి కళకు ఇందిరమ్మ ఆశీస్సులు..

## - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచ్ చేతుల మీదుగా స్లాబ్ పనుల ప్రారంభం!"

పెన్ పహాడ్, ఏప్రిల్ 15 ( విజన్ ఆంధ్ర ) : పేదవాడి సొంతింటి కల సాకారం కావడమే ఇందిరమ్మ రాజ్యం అసలు సిసలైన లక్ష్యమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని లబ్ధిదారుడు కేశగాని సైదులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులను బుధవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, గ్రామ సర్పంచ్ వగ్గు రవి తో కలిసి లాంచనంగా స్లాబ్ పనులను ప్రారంభించారు. అనంతరం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుందని, గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కొండంత భరోసానిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానయ్య, నాయకులు ఒగ్గు సైదులు, వార్డు మెంబర్ నిమ్మలబోయిన సౌజన్య మల్లేష్, మండల కాంగ్రెస్ నాయకులు చనగాని రాంబాబు గౌడ్, ఎస్.కె. సైదులు, ముఖ్య నాయకులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగియని ప్రతిష్టంభన: ఎనిమిదవ రోజుకు చేరిన విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

## నల్ల మాస్కులతో మౌన దీక్ష.. ప్రభుత్వ మొండివైఖరిపై విద్యుత్ కార్మికుల నిరసన



పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా బుధవారం ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ముఖాలకు నల్ల మాస్కులు ధరించి, నోటికి తాళం వేసి 'మౌన దీక్ష' చేపట్టారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా, తమ గొంతు నొక్కుతున్నారనే సంకేతాన్ని ఇస్తూ సాగిన ఈ దీక్ష అందరినీ ఆలోచింపజేసింది.

కదం తొక్కిన ఆర్టిజన్ మిత్రులు....

ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఎనిమిది రోజులుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ సమ్మెలో అహర్నిశలు శ్రమిస్తున్న ఆర్టిజన్ మిత్రులకు, ప్రతి ఒక్క కార్మికుడికి జేఏసీ నాయకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల ఐక్యతే తమ బలమని, డిమాండ్లు నెరవేరే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. "మా కష్టం మీకు వెలుగునిస్తుంది.. కానీ మా జీవితాల్లో మాత్రం చీకట్లు నింపకండి. ప్రభుత్వం వెంటనే స్పందించి మా డిమాండ్లను పరిష్కరించాలి." సమ్మెలో పాల్గొన్న కార్మిక ప్రతినిధులు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ, కార్మిక సంఘాల ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో: ?అలీ, హరి, శర్మ, శేఖర్, మధు, రాంబాబు, పద్మారావు, ?రాఘవరెడ్డి, రవి, బాలరాజు, రవికుమార్ తదితరులు పాల్గొని ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వానికి విన్నపం

విద్యుత్ రంగం కుప్పకూలక ముందే ప్రభుత్వం జోక్యం చేసుకుని, సానుకూల నిర్ణయం తీసుకోవాలని కార్మిక లోకం డిమాండ్ చేస్తోంది. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రవీంద్ర భారతిలో దుంద్ర సుమన్‌కు దళిత రత్న అవార్డు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 15: హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మహనీయుల జయంతి సందర్భంగా సామాజిక న్యాయం కోసం పోరాడిన ప్రముఖులకు "దళిత రత్న" అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన జై భీమ్ సైనిక్ దళ్ మండల అధ్యక్షులు దుంద్ర సుమన్ కు ఈ ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డు పురస్కారం లభించింది.అనంతరం దుంద్ర సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, జిల్లా నాయకులు ఆరే కిషోర్ ల నాయకత్వంలో పనిచేయడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో ముందుండి పనిచేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ అల్లిబిల్లి మహేందర్ కు, సాంఘిక సంక్షేమ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శరత్, నలుమూల నవీన్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మా.. నాన్నా.. క్షేమంగా రండి! 'పోస్టుకార్డు' ద్వారా విద్యార్థుల విన్నపం

## అరైవ్ అలైవ్' సదస్సులో ఏసీపీ వెంకట్ రెడ్డి: ట్రాఫిక్ నియమాలపై శిఖర స్కూల్ విద్యార్థుల ప్రతిజ్ఞ



దుండిగల్, ఏప్రిల్ 15 – (విజన్ ఆంధ్ర) : రోడ్డు భద్రత అనేది కేవలం ఒక ప్రభుత్వ నిబంధన కాదు.. అది ప్రతి కుటుంబం యొక్క బాధ్యత అని జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ కె. వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మూడవ రోజు బుధవారం బౌరంపేట్‌లోని శిఖర ఇంటర్నేషనల్ స్కూల్‌లో "అరైవ్ అలైవ్" (ూతీతీఱఙవ ూశ్రీఱఙవ) ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వీడియోల ద్వారా కళ్ళకు కట్టినట్లు అవగాహన:

ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు క్షణకాలం పాటు చేసే చిన్న పొరపాట్ల వల్ల ఎలా సంభవిస్తాయో వివరించారు. హెల్మెట్ ధరించడం మాత్రమే కాదు, దాని స్ట్రాప్ (ూ్ట్ఖఱజూ) సరిగా పెట్టుకోకపోవడం వల్ల కలిగే నష్టాలను వీడియోల ద్వారా ప్రదర్శించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడకం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల జరుగుతున్న ప్రాణ నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

భావోద్వేగానికి గురిచేసిన విద్యార్థుల అనుభవాలు:

గతంలో రోడ్డు ప్రమాదాలకు గురైన కొందరు విద్యార్థులు ఈ వేదికపై తమ చేదు అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. తాము చేసిన చిన్న పొరపాట్ల వల్ల ఎంతటి ఇబ్బందులు పడ్డామో వివరించడం అక్కడున్న వారందరినీ ఆలోచింపజేసింది. అనంతరం విద్యార్థులందరితో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

పిల్లల లేఖలు.. తల్లిదండ్రులకు మార్గదర్శకాలు:

ఈ కార్యక్రమం ఒక వినూత్న అడుగుకు శ్రీకారం చుట్టింది. విద్యార్థులకు పోస్ట్ కార్డులను పంపిణీ చేసి, తమ తల్లిదండ్రులకు "మీరు రోడ్డు నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి రావాలి" అని లేఖలు రాయించారు. ఈ కార్డులను నేరుగా వారి ఇంటి చిరునామాలకు పోస్ట్ చేయాల్సిందిగా అధికారులు సూచించారు. తమ పిల్లల నుంచి వచ్చే ఈ విన్నపం తల్లిదండ్రులలో ఖచ్చితంగా మార్పు తెస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ హేమలత , పాఠశాల ఉపాధ్యాయ బృందం, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రటరీగా లింగన్నపేట శ్రీనాథ్




మల్హర్, ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర : జయశంకర్ భూపాలపల్లి జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ (జాతీయ మానవ హక్కుల జిల్లా జాయింట్ సెక్రటరీగా మల్హర్ రావు మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన లింగన్నపేట శ్రీనాథ్ నియామకమయ్యారు. ఈ మేరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు జ్యోతీశ్వర్ రెడ్డి మంగళవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు జాతీయ నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూస్తానని, బాధితులకు అండగా ఉంటూ మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. శ్రీనాథ్ నియామకం పట్ల పలువురు గ్రామస్తులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# వ్యవసాయ, ఆర్థిక అభివృద్ధిపై రైతు అవగాహన సదస్సు

**- షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**- భారీ సంఖ్యలో పాల్గొన్న గజ్వేల్ పరిసర ప్రాంత రైతులు**

గజ్వేల్, 15 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర): రైతుల ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారమే ధ్యేయంగా బుధవారం నాడు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సదస్సుకు గజ్వేల్ పరిసర ప్రాంతానికి చెందిన సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని రైతులపై తాము నిర్వహించిన సమగ్ర సర్వే వివరాలను వెల్లడించారు. సాగులో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బందులను గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో సంస్థ శాస్త్రవేత్తలు, నిపుణుల బృందం నేరుగా క్షేత్రస్థాయిలోకి వచ్చి రైతులతో ముఖాముఖి నిర్వహించింది. రైతుల పెట్టుబడిని తగ్గించి ఆదాయాన్ని పెంచేందుకు షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ కీలక నిర్ణయాలు తీసుకుంది. నిపుణుల పర్యవేక్షణలో ఉచితంగా మట్టి పరీక్షలు నిర్వహించి, భూసారానికి తగిన సూచనలు చేయడ, విత్తనం వేసినప్పటి నుండి కోత వరకు పంటలపై శాస్త్రవేత్తల సలహాలు, సేవలు, రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటిని పొందే మార్గదర్శకత్వం అందించడమే లక్ష్యమని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన రైతులు మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఉన్నత నిర్వహణ బృందం, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రతినిధులు, విపి.బాబురావు, ఏవిపి. భిక్షమయ్య, ఏజీఎం టీ. రాజశేఖర్, జీఎం మార్కెటింగ్ శశిధర్, ఏఆర్ఎమ్ సలీం, విపి.విజయక్రిష్ణ, ఏఎస్ఎం. అశోక్, ఆర్ అండ్ డి హెడ్ ప్రశాంత్ హరి, జీఎం సర్వీస్ శివ సాగర్, మార్కెటింగ్ మేనేజర్ శివ తేజేశ్వర్ రెడ్డి, రామక్రిష్ణ, ఎస్ఓ లు నర్సింలు, చంద్రమౌళి, ఇతర కంపెనీ ప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్, బంజేరుపల్లి గ్రామాలలో బుధవారం రోజున ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ వడ్లను నేరుగా ఈ కేంద్రాల ద్వారా విక్రయించుకోవచ్చన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ వడ్లకు క్వింటాలుకు రూ. 2389, కామన్ వెరైటీకి రూ. 2369 చెల్లించబడుతుందని, అదనంగా సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం రైతులకు ఎంతో లాభదాయకమని పేర్కొన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా ఐకెపి కొనుగోలు కేంద్రాలకు వచ్చి తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కేంద్రాలలో తూకం,



చెల్లింపులు పారదర్శకంగా జరుగుతాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.అలాగే అధికారులు రైతులకు సహకరించి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు చంద్రకళ,రిక్కల లతా రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బొమ్మగాని రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలయ్య, శ్రీనివాస్ ,గ్రామ సంఘ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, రైతులు, సీసీలు, ఏపిఎంలు పాల్గొన్నారు.

# అనుమతి పొందని వెంచర్లలో ప్లాట్ల అమ్మకాల జోరు

## ఆ వైపు కన్నె చూడని అధికారులు.....

బాన్సువాడ ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర). అనుమతి పొందని వెంచర్ల ప్లాట్లు అమ్మకాలు జోరు కొనసాగుతున్నాయి. బాన్సువాడ మునిసిపాలిటీ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేస్తున్నటు వంటి 50 పై ఎకరాల తో వెంచర్ల ను ఏర్పాటు చేస్తున్నారు. వీటి కి అనుమతులు ఆ దేవుడు ఎరుగు కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వం నుండి పూర్తిస్థాయి అను మతులు పొందిన తర్వాతనే వెంచర్లను ఏర్పాటు చేసి విక్రయించాలి, కానీ ఇక్కడ మాత్రం అలా జరగడం లేదని కొంత మంది మేధావి వర్గం బహిరంగంగానే చెప్పు కుంటున్నారు. అమాయక ప్రజల ను మోసం చేస్తూ ఫైనల్ ఎల్పీ రాకముందే ప్లాట్లను ప్రజలకు అధిక ధరలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు కోట్లకు పరిగెత్తున్నారు. కల్కి చెరువు కింద ఉన్నటువంటి భూముల ను సైతం వెంచర్ల గా తయారు చేస్తూ విక్ర యిస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం వెంచర్లు ఏర్పాటు చేయాలంటే ఆ భూమి పంటల కు ఏమాత్రం అను కూలించ కుండా ఉంటేనే వెంచర్లను ఏర్పాటు చేయాలి అది కూడా పూర్తిస్థాయి అను మతులు పొందిన తర్వాతనే వెంచర్లను ఏర్పాటు చేయాలి కానీ ఇక్కడున్న కొందరు జిల్లా మున్సిపాలిటీ అధికారుల ప్రోత్బలం తోనే ఇష్టాను సారం గా అధికారుల ను సైతం మంచిగా చేసుకొని ఇలాంటి వ్యవహారాల కు పూను కుంటున్నారు. ఈ ప్రైవేట్ వెంచర్ల రియల్ ఎస్టేట్ వ్యాపారుల కు వత్తాసు పలుకుతున్న అధికారులు



ఇదిలా ఉండగా వెంచర్ల లో ఏర్పాటు చేస్తే రోడ్లకు గాను డ్రైనేజీల కు గాను ఎంచక్కా కల్కి చెరువు నీటిని సైతం ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నారు కల్కి చెరువు కట్టకింద కాలువల ద్వారా సుమారు 2000 ఎకరాల ఆయకట్టు రైతులు పంటను పండిస్తారు. వేసవి కాలం కావడం తో కల్కి చెరువు కాలువల ద్వారా పొలాల కు చివరి ఆయకట్టు వరకు నీరు అందక రైతులు సతమతమ వుతున్నారు. వెంచర్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ నీటిని శౌర్యం చేస్తూ వెంచర్లకు వాడుకుంటున్నారు. రెవిన్యూ అధికారులు కానీ నీటి పారుదల శాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూపకపోవడం వెనుక మత్తు లాబు ఏమిటో అర్థం కాని పరిస్థితి లో ఆ శాఖ పనితీరు ఏమాత్రం అర్థం కావడం లేదు ఇప్పటికైనా అధికారులు ఈ వెంచర్ల పై పూర్తిస్థాయి గా నిఘా పెట్టి రైతుల కు న్యాయం చేస్తారని మేధావి వర్గం ప్రజలు కోరుతున్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**డిసిసి నూతన ప్రధాన కార్యదర్శి అన్నారం గోపాల్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన జనరల్ సెక్రెటరీగా నియామకమైన అన్నారం గోపాల్ రెడ్డి బుధవారం కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ని సైతం కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:

ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని గోపాల్ రెడ్డిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అన్నారం గోపాల్ రెడ్డితో పాటు: లేబర్ సెల్ నాయకులు: ఉపేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు నవీన్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, కావలి గోపాల్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



# 99 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాం

అందోల్ ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం 99 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మానవహారం నిర్మించడం జరిగింది.రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తమ నడవడి ఎలా ఉండాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సై శంకర్ అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు వలు సూచనలు చేశారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రతపై డ్రాయింగ్ పోటాపోటీ నిర్వహించి ప్రోగ్రాంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్లు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### చలివేంద్రానికి నోచుకోని మర్పల్లి...

## దాహంతో అలమటిస్తున్న ప్రజలు!

### -దాతలు ముందుకు వచ్చి ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు

మర్పల్లి ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో ఎండలు భగభగ మండిపోతున్న వేళ ప్రజలకు ఉపశమనం కలిగించే చలివేంద్రాలు కనిపించడం లేదు. మండల కేంద్రానికి వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు, ఆస్పత్రులకు, వ్యక్తిగత పనుల కోసం గ్రామాల నుంచి వచ్చే ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సేవకులు మాత్రం చలివేంద్రాల ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా తాగునీటి సదుపాయం లేకపోవడంతో ప్రజలు దాహంతో అలమటిస్తున్నారు. ప్రతీ ఏడాది వేసవిలో ఏర్పాటు చేయాల్సిన చలివేంద్రాలు ఈసారి ఎక్కడా కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సామాజిక బాధ్యతను విస్మరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు మండల అభివృద్ధి పనులపై సమావేశం

జన్నారం, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : నేడు మండలంలోని పలు అభివృద్ధి పనులపై మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని బుధవారం రోజున జన్నారం ఎంపిడిఓ ఉమర్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమా లలో భాగంగా జన్నారం మండలంలోని పలు గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులపై గురువారం రో జున మండలకేంద్రంలోని రైతువేదికలో సమావేశం వుంటుందని ఇట్టి సమావేశానికి మండలంలోని 29 గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, ముఖ్య ప్రముఖులు అదేవిధం గా ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, సమాఖ్య స భ్యులు, యువజన సంఘాలు, రైతు సంఘాల స భ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చే యాలని కోరారు.

## తాడిచెర్లలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

మల్హర్, ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామస్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌లోని 'మౌ' గ్రామంలో జన్మించిన అంబేద్కర్, ఎన్ని కష్టాలు ఎదురైనా పట్టుదలతో విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించిన గొప్ప మేధావి అని కొనియాడారు. సమాజంలోని అంటరానితనం, కుల వివక్ష వంటి దురాచారాల నిర్మూలనకు ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు. "చదువుకో, సంఘటితమవ్వు, పోరాడు" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం నింపిన ఆయన ఆశయ సాధనే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు, వార్డు సభ్యులు కామ బాపు, అజ్మత్ అలీ, శీను, ఇందారపు ఎల్లయ్య, మెరుగు రాజయ్య, ఉదయ్, నరేష్, రణదీర్ రావు, రాజ్ కుమార్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణిలో డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి

### -టీబీజీకేఎస్ డిమాండ్



బెల్లంపల్లి ఏప్రిల్ 15 విజన్ ఆంధ్ర : సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల వారసులు ఇంటర్వ్యూలు పూర్తి చేసుకుని నెలల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి వెంటనే నియామక పత్రాలు అందజేయాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్‌రాజ్ శ్రీనివాసరావు యాజమాన్యాన్ని కోరారు.
బుధవారం బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుమారు 300 మంది డిపెండెంట్లు గత ఏడు నెలలుగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. నియామక పత్రాలు ఆలస్యం కావడంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడటంతో పాటు సర్వీస్ నష్టం ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
అదేవిధంగా, గత సంవత్సరం నుంచి మెడికల్ బోర్డు నిర్వహించకపోవడంతో దాదాపు 2800 మంది కార్మికులు పరీక్షల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించబడినట్లు ఆయన గుర్తుచేశారు. టీబీజీకేఎస్ కృషితోనే కార్మికులకు పలు ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఇప్పటికైనా 250 గజాల ఇంటి స్థలం, రూ.20 లక్షల వడ్డీ లేని గృహ రుణం, పెర్క్స్‌పై ఇన్కమ్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ సమావేశానికి టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి ఉదయ్ కిరణ్ అధ్యక్షత వహించగా, సెంట్రల్ కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనుముల సత్యనారాయణ, ఏరియా నాయకురాలు రసరంజని కుమారి, మెరుగు రమేష్, భోగి శ్రీనివాస్, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి వేడి తీవ్రతలో పక్షులకు జీవనాధారం

### - నీటి గిన్నెలతో సేవా సందేశం

### పట్టణాల్లో దాహంతో అలమటిస్తున్న పక్షులకు సహాయం చేయాలంటూ విద్యార్థులకు చైతన్యం

### ఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్ వేదికగా చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి పిలుపు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పట్టణాల్లోని పక్షులు తీవ్రమైన నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నాయని, వాటి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి పిలుపునిచ్చారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థుల సమక్షంలో పక్షులకు నీరు పెట్టి, చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల కరుణా భావం పెంపొందించుకోవాలని సూచించారు. బాల్కనీ, టెర్రస్ లేదా కిటికీ అంచుల్లో గిన్నెలో నీళ్లు ఉంచడం ద్వారా పక్షులకు జీవనాధారం కల్పించవచ్చని వివరించారు. వేసవి కాలంలో నీరు అందక పక్షులు సొమ్మసిల్లి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఎదురవుతున్నాయని, మనం ఉంచే చిన్న గిన్నె నీరు వాటికి ప్రాణ రక్షకంగా మారుతుందని తెలిపారు. ముఖ్యంగా నీడ ఉన్న ప్రదేశాల్లో ప్రతిరోజూ శుభ్రమైన, తాజా నీటిని ఉంచడం ద్వారా పక్షుల ఆరోగ్యం కాపాడవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కూడా పక్షులకు నీరు అందించేందుకు ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుతూ, సమాజంలో మంచి సందేశాన్ని చేరవేసింది.

## జర్నలిస్టుల మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : జర్నలిస్టులు జాతీయస్థాయి సమావేశాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడలో మంత్రి స్వగృహంలో బుధవారం ఎన్‌యూజే(ఐ) మహాసభల పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్ వేదికగా జర్నలిస్టులు జాతీయస్థాయి సమావేశాలు నిర్వహించడం అభినందనీయమని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ నెల 23, 24 తేదీలలో నిర్వహించే నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) (ఎన్‌యూజే(ఐ)) జాతీయ సమావేశాల వాల్ పోస్టర్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎన్‌యూజే(ఐ) అనుబంధ యూనియన్ అయిన తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్
(టిఎస్ జెయు) ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల జర్నలిస్ట్ ప్రతినిధులు హాజరయ్యేలా, హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై చర్చించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని ఆకాంక్షిస్తూ, కార్యక్రమ నిర్వాహకులైన టీఎస్‌జేయూ రాష్ట్ర, జిల్లా కమిటీలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల జనార్దన్, గట్టు రవీందర్, ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి వివాహానికి మాజీ ఎమ్మెల్యేను ఆహ్వానించిన వజ్రేష్ యాదవ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తమ కుమారుడు శ్రవణ్ వివాహం సందర్భంగా బుధవారం కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జరగనున్న వివాహ వేడుకకు హాజరుకావాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగగా, ఇద్దరూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.

## తిరుమలలో బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 15 ఏప్రిల్ 2026: నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు తిరుమలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్త హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ ఢిల్లీ ముఖ్యమంత్రిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆమె బచ్చు రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం భక్తి, ఉత్సాహ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు యన్నం భూపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్, టోల్ గేట్ నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్, ఆర్యవైశ్య సంఘ నాయకులు ఉప్పు ఆంజనేయులు, మిరియాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ కు రాఘవేంద్ర లిటిల్ హన్స్ విద్యార్థిని ఎంపిక

జన్నారం, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : రాఘవేంద్ర లిటిల్ హాన్స్ స్కూల్ విద్యార్థిని సైనిక్ స్కూల్ కు ఎంపికైంది. జన్నారం మండలకేంద్రంలోని రాఘ వేంద్ర లిటిల్ హన్స్ ఆంగ్ల మధ్యమ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న కొత్త సంయుక్త అనే విద్యార్థిని 2026–27 విద్యా సంవత్సరానికి గాను సైనిక్ స్కూల్ లో 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ప్రతి భ కనబరిచి తిరుపతిలోని సైనిక్ స్కూల్ ఎంపికైందని బుధవారంరోజున పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర గ్రూప్స్ అధి నేత ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ సైనిక్ స్కూల్ లో ఆరవ తరగతికి కొత్త సహస్ర ఎంపిక కావడం చాలా సంతోషకరమన్నారు. అదే విధంగా పాఠశా ల స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు చాలా మంది విద్యార్థులు నవోదయ, గురుకుల, సైనిక్ స్కూల్ మాత్రమే కాకుండా ప్రతి కాంపిటీటివ్ ఎ గ్జామ్స్ లో సీట్లు సాధించ డం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం ఎంపికైన విద్యార్థినిని రాఘ వేంద్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, అకాడమిక్ డీన్ హేమలత షిండే, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం సన్మానించి అభినందించారు.



# గూడూరు నియోజకవర్గ ఏర్పాటు కోసం యువజన జేఏసీ సమావేశం విజయవంతం చేయాలి

### ముఖ్య సలహాదారు వాంకుడోత్ కటార్ సింగ్



గూడూరు ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర )గూడూరు మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 18న గూడూరు అంగడి సెంటర్‌లో నిర్వహించనున్న యువజన జేఏసీ ఏర్పాటు సమావేశాన్ని భారీ స్థాయిలో విజయవంతం చేయాలని యువజన జేఏసీ ముఖ్య సలహాదారు వాంకుడోత్ కటార్ సింగ్ కోరారు బుధువారం గూడూరు మండల కేంద్రంలోని స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గూడూరు మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించాలని ప్రజల డిమాండ్ పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై పోరాటానికి సిద్ధమవుతున్నారని తెలిపారు.

ఈ సమావేశానికి వివిధ కుల సంఘాలు, యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, అలాగే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలనీ. గూడూరు మండలంలోని అన్ని గ్రామాల నుండి యువకులు, విద్యావంతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈనెల 18న జరగనున్న సమావేశంలో పాల్గొని యువజన జేఏసీ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో యూవజన జేఏసీ ప్రతినిధులు

కాయితోజు దేవేంద్ర చారి, పెసరి శివ, బానోత్ రామన్న నాయక్, భూక్యా సురేష్ నాయక్,ఎండి రహీం పాషా, నూకల అశోక్, మండల కుమార్, బానోత్ భాస్కర్ నాయక్, చీదురు హరీష్, గుగులోత్ రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి టీఎన్టీయూసీ ‘కార్మిక బాట’

బెల్లంపల్లి, ఏప్రిల్ 15 విజన్ ఆంధ్ర:సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో ‘కార్మిక బాట’ కార్యక్రమం బెల్లంపల్లి సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు నాయకులు వార్డుల వారీగా సందర్శించారు.

బెల్లంపల్లిలో సింగరేణి ఆధీనంలోని 34 వార్డులకు నీటి సరఫరా, క్వార్టర్స్ మరమ్మత్తుల కోసం ఏర్పాటు చేసిన కార్యాలయం ఉన్నప్పటికీ, పలు సమస్యలు ఇంకా పరిష్కారం కాకపోవడం కార్మికులు ప్రస్తావించారు. బస్తీల్లో సంవత్సరాల క్రితం వేసిన వాటర్ పైప్‌లైన్లు పాడై రంధ్రాలు పడి నీరు వృథా అవుతోందని, ఈ విషయాన్ని జేఈ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, మెటీరియల్, సిబ్బంది కొరతపనులు సాగడం లేదని తెలిపారు.

సివిల్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు క్యాంటీన్, తాగునీటి వంటి కనీస సౌకర్యాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ, సింగరేణిలో అమలు కావడం లేదని ఆరోపించారు. ఎనిమిది గంటల పనికి బదులు 12 గంటలు పని చేయించి సరైన వేతనం ఇవ్వడం లేదని కాంట్రాక్ట్ కార్మికులు పేర్కొన్నారు.



బెల్లంపల్లిలో బొగ్గు గనులు మూతపడడంతో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి పి. మణిరామ్ సింగ్ కోరారు. గుర్తింపు పొందిన కార్మిక సంఘం సమస్యల పరిష్కారంలో విఫలమవడంతో యాజమాన్యం స్పందించడం లేదని విమర్శించారు.

సివిల్ డిపార్ట్మెంట్ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే సివిల్ కార్యాలయం, జీఎం కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గజ్జి దుర్గయ్య, గైని తిరుపతి, బొల్లు మల్లయ్య, బి. కుమార్, ఎం. రాజయ్య, ఎండి. అన్వర్, ఎస్.ఎస్. పాండే, జి. శ్యామ్, మేకల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటీఐ ని సందర్శించిన సబ్ కలెక్టర్...

బోధన్, ఏప్రిల్15 (విజన్ ఆంధ్ర) : బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో బుధవారం పట్టణంలోని ఆచన్ పల్లిలో గల ప్రభుత్వ ఐటీఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించి, జరుగుతున్న కార్యక్రమాలు అడ్మిషన్ ప్రక్రియను సమీక్షించారు. కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న కోర్సులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్, బేసిక్ డిజైనర్ ఉ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్స్‌డ్ సిఎన్సి మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులు ఉన్నాయని అధికారులు తెలిపారు. కనీస అర్హత పదవ తరగతి పాస్ అయి ఉండాలని,



కోర్సు వ్యవధి 1 నుండి 2 సంవత్సరాలు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కళాశాలలో సీట్ల లభ్యత, మౌలిక వసతులు, శిక్షణ సదుపాయాలు, యువతకు ఉపాధి అవకాశాలు పెరగడానికి నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుతం అడ్మిషన్లు కొనసాగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అప్రెంటిస్‌షిప్, స్వయం ఉపాధి ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ అధునాతన సాంకేతిక విద్యను ప్రోత్సహిస్తున్న సంస్థను అభినందించారు. కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చేరేందుకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.



# దళిత రత్న అవార్డు గ్రహీత నాతరి కిరణ్‌కు సన్మానం

బెల్లంపల్లి, ఏప్రిల్ 5 విజన్ ఆంధ్ర : అణగారిన వర్గాల సాధికారత కోసం కృషి చేస్తున్న నాయకులకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలు, బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాదిగ హక్కుల దండోరా మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాతరి కిరణ్ మాదిగకు లభించిన "దళిత రత్న" అవార్డు సందర్భంగా బెల్లంపల్లిలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్, వైస్ చైర్మన్ రాగం చెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొని నాతరి కిరణ్ మాదిగను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయిలో సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం గర్వకారణమని నేతలు పేర్కొన్నారు. ప్రజా సేవలో మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. పలువురు కౌన్సిలర్లు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలి

**- కేసారపు నరేష్ మాదిగ**

మల్హర్, ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర : అణచివేయబడిన సమాజానికి ఏప్రిల్ నెల పండుగ లాంటిదని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ మలహర్ రావు మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ సంస్కృతిలో భాగమైన పండుగలతో పాటు, సామాజిక మార్పు కోసం శ్రమించిన మహనీయుల జయంతి ఉత్సవాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర మల్లేష్, నవీన్, దినేష్, రాజసమయ్య, రవికుమార్, ఐలయ్య, మహేందర్, రమేష్, మధుకర్, వినయ్, పోశాలు, సాత్విక్, రాహుల్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఐఐటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గాయత్రి పాఠశాల విద్యార్థులు

**-- అభినందించిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి**

యాదాద్రి ఏప్రిల్ 15 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఐఐటి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఐఐటి అనేది పట్టణాలకు టౌన్ లకు మాత్రమే పరిమితమై చాలా వ్యయంతో కూడుకున్న చదువుగా ఉండేది ఇప్పుడు దానిని మండల స్థాయికి తీసుకొచ్చిన ఘనత గాయత్రి పాఠశాలకు దక్కింది అని కొనియాడారు రానున్న రోజుల్లో పోటీ ప్రపంచానికి తట్టుకొని నిలబడేటట్లు విద్యార్థులకు ఐఐటి ఎంతో సహాయ పడుతుందని అన్నారు అదేవిధంగా విద్యార్థులు ప్రతి సంవత్సరం ఐఐటి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు ఐఐటిని తీసుకువచ్చిన గాయత్రి పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు



ఈ కార్యక్రమంలో గాయత్రి హై స్కూల్ చైర్మన్ తవటం నరహరి వైస్ చైర్మన్ పనుమటి మురళీధర్ రెడ్డి కరస్పాండెంట్ భీమిడి యాదిరెడ్డి వైస్ ప్రిన్సిపల్ కొంతం బిక్షపతి ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకుర్ల వెంకటేశం ప్రిన్సిపల్ అనురాధ భీమిడి కవిత రమాదేవి ఐఐటి ఉపాధ్యాయులు ముత్యాలు స్వామి సాయి తేజ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతో దోహదం: అంతునూరి శివకుమార్

గజ్వేల్, 15 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) :వేసవి కాలంలో ప్రయాణికులు మరియు ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని శ్రీ వాసవి మాత చలివేంద్రం నిర్వాహకులు, ఆర్యవైశ్య నాయకులు అంతునూరి శివకుమార్ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని స్థానిక ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన శ్రీ వాసవి మాత చలివేంద్రం వద్ద ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి నిత్యం చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది ప్రజలు తమ అవసరాల నిమిత్తం వస్తుంటారని, వారి సౌకర్యార్థం గత ఏడు సంవత్సరాలుగా ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద నిరంతరాయంగా చలివేంద్రాన్ని నడుపుతున్నామని తెలిపారు. అందులో భాగంగానే నేడు బాటసారులకు, ప్రజలకు మజ్జిగ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి తన మిత్రుడు ఏలిశాల కాశీనాథ్ ప్రత్యేక సహకారం అందించారని శివకుమార్ తెలిపారు. కాశీనాథ్ ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్నప్పటికీ, ఇక్కడ



జరిగే సేవా కార్యక్రమాలకు నిరంతరం తన వంతు తోడ్పాటును అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు తోట బిక్షపతి, సిద్ధి బిక్షపతి, ఉప్పల కృష్ణమూర్తి, దుబకుంట రుక్మయ్య, దుబకుంట లచ్చలు, సూపర్ మార్కెట్ లక్ష్మణ్, గౌరిశెట్టి శ్రీనివాస్, గంగా రమేష్, సముద్రాల అమర్నాథ్, మరియాల లింగం, మరియాల శ్రీనివాస్, జగ్గయ్య గారి రాజు, మరుమాముల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య నగర్‌లో 'సంకల్ప' యోగా: ఆరోగ్యంపై రావుల శేషగిరి అవగాహన

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):నిత్యం యోగా సాధన చేయడం ద్వారానే మానసికబి ప్రశాంతతతో పాటు సంపూర్ణ శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని మాజీ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి అన్నారు. సంకల్ప యాత్రలో భాగంగా బాలయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కార్యకర్తలతో కలిసి స్వయంగా యోగాసనాలు వేసి అందరిలో ఉత్సాహాన్ని నింపారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడిని జయించడానికి యోగా ఒక్కటే మార్గమని శేషగిరి పేర్కొన్నారు. సంకల్ప యాత్ర కేవలం రాజకీయ మార్పు కోసమే కాకుండా, ప్రజల జీవనశైలిలో సానుకూల మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో సాగుతోందని ఆయన వివరించారు. "యోగా అనేది కేవలం వ్యాయామం కాదు, అది ఒక జీవన విధానం. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కనీసం అరగంట యోగాకు కేటాయించాలి. అని రావుల శేషగిరి సూచించారు.

కార్యకర్తలతో కలిసి ఆసనాలు



ఈ సందర్భంగా నిర్వహించిన యోగా శిబిరంలో శేషగిరి పలు క్లిష్టమైన ఆసనాలను వేసి కార్యకర్తలను ఆశ్చర్యపరిచారు. నాయకుడి అడుగుజాడల్లో నడుస్తూ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంకల్ప యాత్రకు వస్తున్న ప్రజాదరణతో పాటు, ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అతివేగం ప్రమాదకరం

**-రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత: మర్పల్లి ఎస్సై అబ్దుల్ రవూఫ్**

**-గిరిజన పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు**

**-పోలీసులకు బారికేడ్లను అందజేసిన వివేకానంద పాఠశాల యాజమాన్యం**

మర్పల్లి, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని మర్పల్లి ఎస్సై అబ్దుల్ రవూఫ్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో నీ గిరిజన పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు




తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని హెచ్చరించారు. చిన్న వయసులోనే విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుంటే, తమ కుటుంబ సభ్యులను మరియు గ్రామస్తులను చైతన్యపరచవచ్చని ఆయన పేర్కొన్నారు. అనంతరం

విద్యార్థులకు రోడ్డు భద్రతపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

రోడ్డు భద్రతలో భాగంగా సిరిపురం గ్రామ వివేకానంద పాఠశాల యాజమాన్యం ప్రశంసనీయమైన నిర్ణయం తీసుకుంది. ప్రధాన రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రెండు బారికేడ్లను స్పాన్సర్ చేసి, వాటిని మర్పల్లి పోలీసులకు అందజేశారు.రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని కోరారు. సిరిపురం వద్ద ఏర్పాటు చేసిన ఈ బారికేడ్లు ప్రమాదాల నివారణకు ఎంతో దోహదపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వివేకానంద పాఠశాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై కొయ్యూరు పోలీసుల అవగాహన

### ఎస్ఐ రజన్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ



మల్లూర్, ఏప్రిల్ 14 విజన్ ఆంధ్ర భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచెర్లలో కొయ్యూరు పోలీసులు రోడ్డు భద్రతా నియమాలపై ప్రత్యేక అవగాహన మరియు ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు. కొయ్యూరు ఎస్ఐ రజన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రజన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు వాహన చట్టాలను గౌరవించాలని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తోటి ప్రయాణికుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. అనంతరం ఆయన సమక్షంలో ప్రజలందరూ "భారతదేశ పౌరుడిగా రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ప్రమాదాల నివారణకు బాధ్యతగా కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన ప్రాణాంతకమని, ప్రతి ఒక్కరూ అంతఃకరణశుద్ధితో నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ఈ సందర్భంగా పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్. వార్డు సభ్యులు కామ బాపు, బొబ్బిలి నరేష్. బండి రణదీర్ రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంలో పనులు త్వరితగతిన చేపట్టాలి

### అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ రాజీవ్ స్టేడియంలో నూతనంగా చేపడుతున్న పనులను బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేడియంలో చేపడుతున్న పనులు త్వరితగతిన వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు ఏఇ తో మాట్లాడడం జరిగింది స్టేడియంలో జరుగుతున్న వివిధ పనులను ఆయన ప్రత్యేకించి పరిశీలించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ మురళి కౌన్సిలర్లు కోఆప్షన్ సెంబర్లు టౌన్ అధ్యక్షుడు ఎస్కే ఖాదర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## భూమి సుపోషణపై రైతులకు అవగాహన కార్యక్రమం

జహీరాబాద్ ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): ఝరాసంగం మండలంలోని బొపన్పల్లి, కక్కెరవాడ మరియు ఝరాసంగం గ్రామాలలో డి.డి.యస్––కేవీకే ఆధ్వర్యంలో భూమి సుపోషణ, సంరక్షణ మరియు సమతుల్య ఎరువుల యాజమాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి.డి.యస్––కేవీకే భూసార పరీక్ష నిపుణులు ఈ. స్వామి మాట్లాడుతూ... మట్టి పరీక్షల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. పొలం నుండి మట్టి నమూనాలను సరిగ్గా ఎలా, ఎప్పుడు సేకరించాలో వివరించి అవగాహన కల్పించారు. మట్టి పరీక్షల ద్వారా భూమిలోని పోషక విలువల స్థాయిని తెలుసుకోవచ్చని తెలిపారు. అలాగే పి.హెచ్ విలువ, నీటిలో కరిగే లవణాల శాతం, సేంద్రియ కార్బన్ శాతం వంటి అంశాల ద్వారా భూమి స్థితి, సమస్యలను గుర్తించవచ్చని చెప్పారు. ఈ వివరాల ఆధారంగా సరైన యాజమాన్య చర్యలు తీసుకుంటే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని సూచించారు. అనంతరం రైతులతో కలిసి పొలాల్లో మట్టి నమూనాల సేకరణను ప్రదర్శించారు. తదుపరి శాస్త్రవేత్త (పంటల యాజమాన్యం) వి.రమేష్ మాట్లాడుతూ ప్రతి రైతు మట్టి పరీక్షలు చేయించుకొని, వాటి ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. దీంతో రసాయన ఎరువుల ఖర్చు తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఒకే



పంట వేయకుండా, కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి పాటించాలని సూచించారు. అంతర పంటల సాగు ద్వారా పోషకాల సమతుల్యత పెరిగి, దిగుబడులు మెరుగవుతాయని తెలిపారు. సేంద్రియ ఎరువులు అయిన వర్మికంపోస్ట్, ఘనజీవామృతం తయారు చేసి వినియోగించడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. అనంతరం ముందుగా సేకరించిన మట్టి నమూనాల భూసార పరీక్ష ఫలితాలను రైతులకు పంపిణీ చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, డి.డి.యస్ సూపర్‌వైజర్ సంపత్, నర్సిములు, మహిళా రైతులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

## పరిగి ప్రీమియర్ లీగ్ (పిపియల్) ను ప్రారంభించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్

పరిగి, ఏప్రిల్15(విజన్ ఆంధ్ర ): పరిగి పట్టణంలో నిర్వహిస్తున్న పిపియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రోత్సాహకంగా ఎమ్మెల్యే రూ.50 వేల నగదు అందించారు. క్రీడాకారులు, నిర్వాహకులను అభినందిస్తూ యువత క్రీడల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. టోర్నమెంట్ నిర్వాహకులు సవేరా మహమూద్, షాయబ్, అంజాద్, ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశు రాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హన్మంతు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి క్రిష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండు



అశోక్, వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్లు అజాజ్, యూసుఫ్, ఆరిఫ్, బాదాం శ్రీను, అక్బర్, జాక్ రవి, నరేష్, శ్రీను, రవీంద్ర, ఆంజనేయులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి క్రిష్ణ, వైస్ చైర్మన్ హన్మంతు, దండు అశోక్, వెంకట్రాంరెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పానగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

- ప్రతి సంవత్సరం విద్యార్థులకు నగదు కానుకలు
- పేద విద్యార్థులకు ఫీజులు భరిస్తామని హామీ
- అంబేద్కర్ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి

జహీరాబాద్ ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, నీలి జెండాను లాలు, ఆశప్పలు కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. జయంతి సందర్భంగా గ్రామ ఉపాధ్యాయుడు బాల్ శెట్టి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.1000, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.500 నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. రెవెన్యూ అధికారి సాయి కుమార్ మాట్లాడుతూ, పేద విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఉ



ంటే తాను స్వయంగా భరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచి రాజ్ కుమార్ స్వామి మాట్లాడుతూ... అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉప సర్పంచ్ వాహబ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేంద్ర, బీఆర్ఎస్ నాయకుడు నర్సిములు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు అంబేద్కర్ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరిపెడ మాకుల జాతరలో వైద్య శిబిరం ఏర్పాటు

### -వైద్యాధికారి గుగులోతు రవి..

మరిపెడ , విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ పరిధిలో కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రం మాకుల శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జాతర (పారు వేట)ను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గుగులోతు రవి పర్యవేక్షణలో ఈ శిబిరం కొనసాగుతోంది. ఈ సందర్భంగా డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ.. జాతరకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, ప్రమాదాలు సంభవించినా తక్షణమే వైద్య సాయం అందించేందుకు ఈ శిబిరాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. భక్తులు అనారోగ్యానికి గురైతే ఆలస్యం చేయకుండా శిబిరంలోని వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి,డాక్టర్ కిరణ్ సాగర్, ఏఎన్ఎంలు నాగమణి, శ్రీదేవి, నర్సబాయి, ఆశా ఆరోగ్య కార్యకర్తలు సునీత ,శోభ పాల్గొని భక్తులకు వైద్య సేవలను అందించారు. ఈ వైద్య శిబిరంలో అత్యవసర మందులు, ప్రాథమిక చికిత్స పరికరాలను అందుబాటులో ఉంచినట్లు ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు,

## గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



పరిగి, ఏప్రిల్ 15( విజన్ ఆంధ్ర ) : పరిగి మున్సిపల్ ఇంద్ర నగర్ కాలనీలో గల అంగన్వాడి భవనంలో అంగన్వాడీ టీచర్ సక్కుబాయి అధ్యక్షతన పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 11వ వార్డ్ కౌన్సిలర్ ఎండీ ఎజాస్ మాట్లాడుతూ అంగన్వాడిలో ప్రభుత్వంచే సరఫరా చేయబడుతున్న పోషక ఆహారాలను ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ, చిన్నపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా పిల్లల్లో పోషకాహార విలువలు పెంపొందుతాయని తెలిపారు. అలాగే అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే అనే కార్యక్రమం నిర్వహించి చిన్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ పట్టాలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ సింధు, 11వ వార్డు నాయకులు నాగరాజ్ ,అనిల్, మీనాజ్, అంగన్వాడి ఆయా అనుసూజ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు పై అవగాహన

దౌల్తాబాద్ ఏప్రిల్ 15 విజన్ ఆంధ్ర : దౌల్తాబాద్ మండలం గోకాఫసల్ వాద్ గ్రామంలో ఫైనియర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జడ్.పి. హెచ్.ఎస్ హై స్కూల్ లో ట్రాఫిక్ నియమాలు హెల్మెట్ అతివేగం జీబ్రా క్రాసింగ్ వంటి అంశాలపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో తమ అమ్మానాన్నలకు ఉత్తరం ద్వారా నియమాలను రాయించి చదివించాలని కోరడం జరిగింది

నేను తమరితో తెలియజేయునది ఏమనగా ఈరోజు నుంచి నీవు హెల్మెట్ లేకుండా బైక్ ని నడపకూడదు. అలాగే మద్యం సేవించి వాహనాన్ని నడపకూడదు మరియు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాన్ని తోలరాదు. ఇప్పటినుండి నీవు హెల్మెట్ లేకుండా లేదా మద్యం సేవించి వాహనం నడిపినట్టు అయితే నేను మరి నాతో పాటు మన కుటుంబ సభ్యులము ఎవరు కూడా మీ యొక్క వాహనాన్ని ఎక్కము. అలాగే నీ నుండి ఎదురుగా వచ్చే ఇతర వాహనాలకు ఎలాంటి హాని జరగకుండా చూసుకుంటానని నాకు ప్రమాణం చేయాలి. నీవు ఎప్పుడూ బయటికి వెళ్లిన క్షేమంగా ఇంటికి వస్తావని మన కుటుంబ సభ్యులందరము ఎదురు చూస్తూ ఉంటాము. నేను మరియు మన కుటుంబ సభ్యులందరము నీకు ఇష్టమున్నట్టయితే నేను చెప్పిన విధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ వాహనాన్ని నియంత్రణతో నడిపి క్షేమంగా ఇంటికి వస్తావని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాలల యజమాన్యం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు ధీటుగా యూనివర్సల్ విద్యార్థుల విజయం

- నవోదయ ఫలితాల్లో మెరిసిన యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు
- 34 మందికి సీట్లు.. ప్రతి యేటా ఇదే తరహా ఫలితాలు
- ప్రపంచంలో శక్తివంతమైనది కేవలం విద్య ఒక్కటే
- చిన్నపిల్లలు ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : ఇబ్రహీంపట్నం కేంద్రంగా విద్యా సేవలను అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్ మరోసారి విశిష్ట ఫలితాలతో అందరి ప్రశంసలు అందుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష విజయాన్ని సాధించారు. మొత్తం 34 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల్లో ఉచిత విద్యకు ఎంపిక కావడం ద్వారా సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కార్పొరేట్ స్థాయి పోటీని తట్టుకుని ఈ విజయాన్ని సాధించడం విశేషంగా చెప్పుకోవాలి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ఏడు సంవత్సరాలుగా నిరంతరంగా విద్యా సేవలు అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్, తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశాలు వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను విజయపథంలో నడిపిస్తూ ముందంజలో కొనసాగుతోంది. ఈ సంవత్సరం వచ్చిన ఫలితాలు ఆ కృషికి నిదర్శనంగా నిలిచాయి. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థుల్లో మోక్షిత్, ప్రణయ్ రాజ్, కె.జయప్రకాశ్, ఎం.వైదిక్, శ్రీఆదిత్యవర్ధన్, ఏ. హర్షిత్ తేజ్, అకిరానందన్, సమన్వీ, రిత్విక్, హిమాన్షు, తేజశ్విని, మోక్షజ్ఞ, నిహాళ్, ఆశ్వత్, సాయితనీష్, రేహాన్, హర్షిత్, జ్ఞానేష్, త్రివిక్రమ్, ఎన్.రిత్విక్, సాత్విక్, మోక్ష, అనీష్, సాయిప్రణవ్, వర్షిణి, చిత్రిక్, శ్రీమహా, వైష్ణవి, గౌతమ్, వంధన, చరణ్ తేజ్, గౌతమ్ వర్మ, ప్రణయ్ కుమార్, అభినయా, తదితరులు తమ ప్రతిభను చాటుకున్నారు. వీరందరూ క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిరంతరం శ్రమించి ఈ స్థాయికి చేరుకున్నారు. ఫలితాల విడుదల అనంతరం బుధవారం యూనివర్సల్ కోచింగ్ సెంటర్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ కోచింగ్ సెంటర్ నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఈ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ఉత్తమ విద్య అందించాలనే సంకల్పంతో ఈ సంస్థ ముందుకు సాగుతోంది. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను తయారు చేస్తూ, వారి భవిష్యత్తును సుస్థిరంగా నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విజయంతో సంస్థపై తల్లిదండ్రుల విశ్వాసం మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించిన నవోదయ మరియు సైనిక్ కోచింగ్ తరగతులు మే రెండో వారంలో ప్రారంభమవుతాయని డైరెక్టర్ ఎ.బాలరాజ్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 6302224279, 8885481117 సంప్రదించాలని కోరారు. మొత్తానికి, యూనివర్సల్ కోచింగ్ సెంటర్ సాధించిన ఈ విజయం కేవలం ఒక ఫలితం మాత్రమే కాదు, గ్రామీణ విద్యార్థులకు ఒక ప్రేరణ, ఒక నమ్మకం. సరైన మార్గదర్శకత్వం ఉంటే ఏ స్థాయికి అయినా చేరుకోవచ్చని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి. దీంతో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు ధనంజయ్, విష్ణు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స


- 139 కిలోల గర్భిణీకి సురక్షిత ప్రసవం
- ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ

గజ్వేల్, 15 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) :గజ్వేల్ జిల్లా కేంద్ర ఆసుపత్రి వైద్యులు బుధవారం ఒక అరుదైన, అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ గ్రామానికి చెందిన సాయిరాం పూజ (29) అనే గర్భిణీకి వైద్యులు సురక్షితంగా ప్రసవం చేశారు. పేషెంట్ సాయిరాం పూజ (భర్త సాయి కిరణ్), బాధితురాలు 139 కిలోల ఊబకాయం తో పాటు థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నారు. వైద్యుల కృషితో పూజ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఊబకాయం అనేది మనం నిర్లక్ష్యం చేసే పెద్ద సమస్య అని, దీనివల్ల భవిష్యత్తులో బిపి, షుగర్, క్యాన్సర్ వంటి ముప్పులు పొంచి ఉంటాయని హెచ్చరించారు. అధిక బరువు, నీరసం, అలసట. చలిని తట్టుకోలేకపోవడం, వణుకు, నిద్రలేమి. జుట్టు రాలడం, చర్మం పొడిబారడం, మలబద్ధకం. గుండె వేగంలో మార్పులు, మానసిక ఒత్తిడి (డిప్రెషన్). ఇలాంటి లక్షణాలు ఉన్న మహిళలు తక్షణమే ఆసుపత్రిని సంప్రదించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను ఒక టీమ్ వర్క్‌లాగా పూర్తి చేసిన వైద్యులను, సిబ్బందిని సూపరింటెండెంట్ అభినందించారు. ఈ బృందంలో పాల్గొన్న వారు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ మంజుల, డాక్టర్ త్రివేణి, డాక్టర్ సుశీల, డాక్టర్ సతీష్, అనస్థీషియా డాక్టర్ మైపాల్, నర్సింగ్ ఑ సహాయక సిబ్బంది నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, ఆంజనేయులు, శ్రీలత, ఓ.టి టెక్నీషియన్ రవీందర్, వార్డు బాయ్ బాబి, ఆయమ్మ కవిత, సద్దాం, షబానా. ఇలాంటి క్లిష్టమైన కేసులనైనా ఎదుర్కోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, జిల్లా ఆసుపత్రిలో నాణ్యమైన చికిత్స పొందాలి అని డాక్టర్ అన్నపూర్ణ పిలుపునిచ్చారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ), ఏప్రిల్ 15 : జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారు లను ఆదేశించారు. భీంగల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు, ఎం.పీ.ఓ లు ఇతర అధికారులతో కలెక్టర్ తాగునీరు సరఫరా తీరుతెన్నులపై సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మర మ్మతులు జరిపించాలని, చేతి పంపులకు ఫ్లషింగ్



చేయించాలని అన్నారు. జూన్ లో విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నందున హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ళకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని, ఎంపీఓలు, ఏ.ఈలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదే శించారు. సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ రాజేందర్, డీపీఓ శ్రీనివాస్ రావు, మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్, నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

### తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు

అన్ని అధునాతన వసతులతో ప్రభుత్వం నిర్మించ దల్చిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. భీమ్గల్ మండలం గోన్ గొప్పుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి అనువైన పరిస్థితులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదనపు తరగతి గదులతో పాటు, ల్యాబ్ రూమ్ లు, లైబ్రరీ, కంప్యూటర్ గదులు, ఆర్.ఓ ప్లాంట్, బోర్ వెల్ తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తదితరులు ఉన్నారు.

## సమాజసేవలో, చదువులోను రాణిస్తున్న హంసిక దేవా



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 14: లోధా మెరిడియన్‌లో నివసిస్తున్న విద్యార్థిని హంసిక దేవా ఎం.పి.సి ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 530కి 527 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించింది. మొత్తం ఇంటర్మీడియట్‌లో 1000కి గాను 989 మార్కులతో రాష్ట్రంలో 9వ ర్యాంకు సాధించింది. కాలేజీ యాజమాన్యం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకుని ఇంట్లో నుంచే చదువుకుంటూ, పాఠ్యేతర కార్యకలాపాలపై సమాన దృష్టి పెట్టింది. మెడిటేషన్‌పై పుస్తకం రాసి ప్రచురించడం, బ్లూ క్రాస్ వంటి సంస్థలతో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, ఆసుపత్రుల్లో క్యాన్సర్ రోగులకు సేవ చేయడం, మెడిటేషన్ తరగతులు నిర్వహించడం, అనాథాశ్రమంలోని పిల్లలకు సహాయం చేయడం వంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటుంది. అలాగే, తన సొంతంగా అసెంట్ ఏవోఐ సర్కిల్ సంస్థను స్థాపించి, ఏం యూ ఎన్ ల్ బిజినెస్ నెట్‌వర్కింగ్ కార్యక్రమలల్లో చురుకుగా పాల్గొంటుంది. ఈ విధంగా చదువుతో పాటు ఇతర కార్యకలాపాలను సమతుల్యం చేస్తూ ఈ విజయాన్ని సాధించడం గర్వకారణమని కాలేజీ యాజమాన్యం అభినందనలు తెలిపింది. భవిష్యత్తులో టాప్ యూనివర్సిటీలో బీబీఏ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న హంసిక దేవాకు కుటుంబ సభ్యులు పూర్తి సహకారాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు.

## నారీమణులు కదం తొక్కుతూ పాదం కదిపిస్తేనే హక్కులను సాధిస్తాం



**-మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 50% సబ్ కోటా కేటాయించాలి**

**- సామాజిక నాయకురాలు చీకూరి లీలా గౌడ్**

విజన్ ఆంధ్ర(15) హైదరాబాద్ మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు జనాభా ప్రాతి పదికగా 50శాతం సబ్ కోటా కేటాయించాలని. బీసీ మహిళా నాయకురాలు చీకూరి లీలావతి డిమాండ్ చేశారు, ఈమేరకు ఆమె విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలు బీసీ మహిళలకు మద్దతుగా నిలవాలని, అప్పుడే బీసీ వర్గాలకు న్యాయం జరుగు తుందని, బీసీ మహిళలు నారి శక్తిగా గళం విప్పి తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందని, ఇప్పుడే స్పందించక పోతే మహిళా రిజర్వేషన్లలో అగ్ర వర్గాల మహిళలకే అధిక ప్రాధాన్యం దక్కే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ప్రతి బీసీగళం పార్లమెంట్‌కు చేరాల్సిన అవసరం ఉందని, ఈసందర్భంగా ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలిగా తాను బీసీ మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొన సాగిస్తానని చీకూరి లీలావతి స్పష్టం చేశారు

## మాజీ కార్పొరేటర్ నరసింహ ఆచారిని అభినందించిన జిల్లా ఇన్చార్జి మంత్రి

తిరుపతి, ఏప్రిల్ 15 :తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ నరసింహ ఆచారిని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. తిరుపతిలో నారా లోకేష్ పర్యటన నిమిత్తం బుధవారం క్రికెట్ స్టేడియం వద్ద జిల్లా ఇన్చార్జి మంత్రి ని మాజీ కార్పొరేటర్ నరసింహ చారి కలిసి తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ ఉద్యోగుల పెండింగ్ సమస్యను వివరించారు. ప్రభుత్వం నుండి వారికి వీలైనంత త్వరగా న్యాయం జరిగేలా చూడాలని నరసింహ చారి మంత్రికి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి సుముఖత వ్యక్తం చేయడంతో పాటు టిడిపి బలోపేతం కోసం నరసింహ చారి చేస్తున్న సేవలను గుర్తించి కండువా వేసి మంత్రి అభినందించారు.

# మరిపెడ మాకుల జాతరలో వైద్య శిబిరం ఏర్పాటు

## వైద్యాధికారి గుగులోతు రవి..

మరిపెడ , విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ పరిధిలో కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రం మాకుల శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జాతర (పారు వేట)ను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గుగులోతు రవి పర్యవేక్షణలో ఈ శిబిరం కొనసాగుతోంది.
ఈ సందర్భంగా డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ.. జాతరకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, ప్రమాదాలు సంభవించినా తక్షణమే వైద్య సాయం అందించేందుకు ఈ శిబిరాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. భక్తులు అనారోగ్యానికి గురైతే ఆలస్యం చేయకుండా శిబిరంలోని వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి,డాక్టర్ కిరణ్ సాగర్, ఏఎన్ఎంలు నాగమణి, శ్రీదేవి, నర్సబాయి, ఆశా ఆరోగ్య కార్యకర్తలు సునీత ,శోభ పాల్గొని భక్తులకు వైద్య సేవలను అందించారు. ఈ వైద్య శిబిరంలో అత్యవసర మందులు, ప్రాథమిక చికిత్స పరికరాలను అందుబాటులో ఉంచినట్లు ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు,

## ‘పులిగోరు’ ఆధ్వర్యంలో నారా లోకేష్ కు ఘన స్వాగతం..

తిరుపతి, ఏప్రిల్ 15 : తిరుపతిలో క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. బుధవారం గొల్లవాని గుంట క్రికెట్ స్టేడియం వద్దకు విచ్చేస్తున్న నారా లోకేష్ కు పులిగోరు మురళీకృష్ణారెడ్డి నేతృత్వంలో మహిళలు మంగళహారతులు ఇచ్చి గుమ్మడికాయతో దిష్టి తీసి స్వాగతం పలికారు. టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డిని నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. అక్కడున్న నాయకులను పార్టీ కార్యకర్తలను పలకరించారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ చల్లా శంకర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ రామదాసు ముని రామయ్య, గంగమ్మ గుడి మాజీ పాలకమండలి సభ్యులు గెంజి సుధాకర్ రెడ్డి, శరత్ చౌదరి దుశ్యంత, శంకర్ రెడ్డి, నారాయణ దేవరాజులు, విజయశంకర్, భారతి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.
పులిగోరు ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ...



నారా లోకేష్ తిరుపతి పర్యటన నేపథ్యంలో సభకు హాజరయ్యేందుకు తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, యువత నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

# విద్యార్థులు ఉన్నతంగా చదివి వృద్ధిలోకి రావాలి

**- బోడకొండ గ్రామ మాజీ ఉపసర్పంచ్ బద్రీనాథ్ గుప్తా**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర ): విద్యార్థులు ఉన్నతంగా చదివి వృద్ధిలోకి రావాలని బోడకొండ మాజీ ఉప సర్పంచ్ వనపర్తి బద్రీనాథ్ గుప్తా అన్నారు. మంచాల మండలం బోడకొండ గ్రామానికి చెందిన జాటోత్ శ్రీను కుమారుడు జీవన్ కుమార్ ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులో ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు బుధవారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ వనపర్తి బద్రీనాథ్ గుప్తా విద్యార్థిని శాలువాతో సన్మానించి, అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు తల్లిదండ్రులు కలలను సాకారం చేయాలని కోరారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమాజంలో పురోగతి సాధించేందుకు



కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు తమ వంతుగా సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. మారుమల గ్రామానికి చెందిన జీవన్ కుమార్ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచడం చాల చాలా సంతోషించాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందర్, ఉప సర్పంచ్ రావినాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు రమేష్, జహాంగీర్, తావునాయక్, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# గొంగూరు గ్యాస్ గోదాం వద్ద బారులు

చౌటకూర్ ఏప్రిల్ 15( విజన్ ఆంధ్ర) :– ఉమ్మడి పుల్కల్ మండలంలో ప్రజలకు గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. గ్యాస్ బుకింగ్ చేసి 20 రోజులు గడుస్తున్నప్పటికీ, గ్యాస్ ఇవ్వడం లేదంటూ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పుల్కల్ మండలంలోని వివిధ గ్రామాలకు గ్యాస్ సరఫరా చేస్తున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలొస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా రోజుల తరబడి గ్యాస్ సిలిండర్ కోసం ఎదురు చూస్తున్నామని వినియోగదారులు బావురుమంటున్నారు.తెల్లవారుజాము నుండే క్యూ లైన్లు
మండలంలోని గొంగ్లూరు గ్రామంలో భారత్ గ్యాస్ గోదాంకు సిలిండర్ల లోడు లారీ వస్తుందన్న విషయం తెలుసుకున్న వినియోగదారులు మంగళవారం తెల్లవారుజాము నుండి ద్విచక్ర వాహనాలు, కార్లపై ఖాళీ సిలిండర్లను తీసుకుని క్యూ లైన్లలో బారులు తీరారు. ఉదయం నుంచే గోదాం వద్ద భారీ రద్దీ నెలకొనడంతో కొద్ది సేపు సిలిండర్ల కోసం గలాట నెలకొన్నది. సిలిండర్ల లోడు లారీ అందుబాటులో ఉన్నాయని తెలుసుకున్న మరి కొంత మంది వినియోగదారులు గొంగూరు గోదాం వద్దకు తరలివచ్చారు.మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు సైతం గంటల తరబడి మంటుటెండలో క్యూలో వేచి ఉండాల్సి దుస్థితి నెలకొన్నది. గొంగ్లూరులోని భారత్ గ్యాస్ గోదాంకు సిలిండర్ల లోడు లారీ రావడంతో కొంత మందికి మాత్రమే గ్యాస్ సిలిండర్లు దొరకడంతో మరి కొంత మందికి దొరకకపోవడంతో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ గోదాం వద్ద కనీసం తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, దాహంతో అల్లాడి పోతున్నామని పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొరత లేకుండా గ్యాస్ సరఫరాను నిరంతరం కొనసాగించాలే అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.



## ఎల్వోసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే. కుంభం

యాదాద్రి ఏప్రిల్ 15 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన దేశి రెడ్డి నరసింహారెడ్డికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కును అందజేశారు నరసింహారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ పంజాగుట్ట నిమ్స్ దావాఖానలో చికిత్స పొందుతున్నాడు ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి 2 లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేసింది మంజూరైన ఎ ఎల్ ఓసినీ బాధిత కుటుంబ ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని అనారోగ్యంతో బాధపడే పేదలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేశి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మార్కెట్ చైర్మన్ బీమానాయక్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు సర్పంచ్ దేశబోయిన బాలస్వామి యాదవ్ మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ ఉప సర్పంచ్ నిమ్మల కృష్ణ ముదిరాజ్ బుంగపట్ల రామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం:



### ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల,ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): పేదల గృహ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధి దుద్దాగు గ్రామంలో గూడెం చంద్రకళ నూతన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే కాలే యాదయ్య బుధవారం సర్పంచ్ కావలి లక్ష్మి ప్రసన్న శేఖర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి పేద కుటుంబం సొంత ఇంటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ అభివృద్ధి వేగవంతం చేసేందుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గౌరవప్రదమైన జీవనానికి సొంత ఇల్లు అవసరమని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లతో వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, అర్హులందరికీ ఇళ్లు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొహమ్మద్ నవాజ్, వైస్ చైర్మన్ పెంటయ్య గౌడ్, సర్పంచ్ రవి, నాయకులు పడాల ప్రభాకర్, బుచ్చయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు తాడిచెర్లలో మండల స్థాయి గ్రామ సభ

### ఇంచార్జీ ఎంపీడీఓ శ్రీ రాంమూర్తి

మల్హార్, ఏప్రిల్ 15 విజన్ ఆంధ్ర : మల్హర్రావు మండల కేంద్రమైన తాడిచెర్లలోని రైతు వేదిక నందు నేడు గురువారం “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక’లో భాగంగా మండల స్థాయి గ్రామ సభ నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపిడిఓ శ్రీరామ్మూర్తి బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడమే ఈ సభ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సందేశాన్ని వినిపించడంతో పాటు, రైతు భరోసా మరియు ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎస్ హెచ్ జీ సంఘాల సభ్యులు, ఎన్జీవోలు, అధికారులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

### – సర్కిల్ ఇన్స్పెక్టర్. రామకృష్ణ రెడ్డి

మునగాల ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్. రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో 3వ రోజు చిల్డ్రన్స్ రోడ్డు సేఫ్టీ డే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులతో ఎస్సై ప్రవీణ్ కుమార్ మనవహారం నిర్వహించి చిన్నారులకు రోడ్డు భద్రతపై నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంపొందించుకోవడం చాలా అవసరమన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, వేగ పరిమితులను పాటించడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్, బైక్ రేసింగ్ లాంటివి నిర్వహించకూడదని తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు రోడ్డు భద్రత నియమాలు గురించి తెలియజేయడం వల్ల జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

అలాగే పాదచారులు జెబ్రా క్రాసింగ్‌లను ఉపయోగించాలని, రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసి జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని తెలిపారు.

# చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే విద్యార్థులతో మానవహారం

### – రోడ్డు భద్రతపై అవగాహన

తుంగతుర్తి, ఏప్రిల్ 15 ( విజన్ ఆంధ్ర) : అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం లో భాగంగా చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే కార్యక్రమాన్ని తుంగతుర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మూడవ రోజున ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. తుంగతుర్తి సిఐ నరసింహారావు, ఎస్ఐ క్రాంతి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించి రోడ్డు నియమాల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ నరసింహారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదాల వల్లనే సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. నేటి బాలలు రేపటి పౌరులని, యువత అకాల మరణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే



వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం గురించి పిల్లలు తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. అలాగే చిన్నారులకు వాహనాలు ఇవ్వకూడదని, యువత త్రిబుల్ రైడింగ్, బైక్ రేసింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రహదారులు దాటేటప్పుడు జిబ్రా క్రాసింగ్స్, వైట్ లైన్స్ వద్ద మాత్రమే దాటాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజంలో సురక్షిత ప్రయాణంపై చైతన్యం కలిగించడమే లక్ష్యంగా పోలీసులు తెలిపారు.

# పుట్ట మధు వైఖరి మార్చుకోవాలి

కాటారం, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : చైతన్యవంతులైన మంథని నియోజకవర్గ ప్రజలు రాజ్యాంగబద్ధంగా జరిగే ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు ను భారీ మెజార్టీతో గెలిపిస్తే, మతి భ్రమించిన బీ ఆర్ ఎస్ నాయకుడు, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య , ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ లు అన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహనీయుల మాల విరమణ పేరుతో ఈ ప్రాంత ప్రజలను హేళన చేస్తూ మాట్లాడడం సరికాదని హితవు పలికారు. మా ప్రాంత ప్రజలు విద్యావంతులు , మేధావులు, పోరాటయోధులు, చైతన్యవంతులుగా మారి, ప్రతి ఎన్నికల్లో స్పష్టమైన తీర్పునిస్తున్న వైనాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలను కించపరిచేలా మాట్లాడడం పుట్ట మధుకు అలవాటైందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి మంత్రి శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, వైఖరి మార్చుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు



. ఈ ప్రాంతంలో విద్యాసంస్థలు నెలకొల్పి రాజ్యాంగం అమలయ్యే లా రాజ్యాంగం తెలుసుకొనేల చేస్తున్న శ్రీధర్ బాబును విమర్శించడం పుట్ట మధు అవివేకానికి నిదర్శనమని అన్నారు. నూతన గృహాలు, కొత్త పెన్షన్లు అనేవి నిరంతర ప్రక్రియ అని తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గదవెన దేవేందర్, కడారి విక్రమ్ , కోడి రవి, భూపెల్లి రాజు, దోమల సమ్మయ్య, చీమల సత్యం , వినయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణి

కొడిమ్యాల ఏప్రిల్ 15,(విజన్ ఆంధ్ర ) కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ఆధ్వర్యంలోజగిత్యాల జిల్లా.( కవనేంట్) జిల్లా అధ్యక్షులు: ఈ దురు శ్రీనివాస్. ( ఉమెన్స్. జిల్లా అధ్యక్షురాలు. ఈ ధురి వనిత దివ్యాంగులకు వీల్ చైర్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ కడారి మల్లేశం,మాజీ ఉప సర్పంచ్ బండ లింగారెడ్డి, వార్డ్ మెంబెర్ ప్రసన్నకుమార్.షాదుల్లా తదితరులు పాల్గొన్నారు. లబ్ది దారులు (1) వేముల సంధ్య.( 2 ) సలీం.(3) మేడపట్ల మనమ్మ.(4) కోమటి నర్సవ్వ. (5) గుండు జమున.



# అంగన్వాడీలను బి ఎల్ ఓ విధుల నుండి మినహాయించాలి

**- సి ఐ టి యు డిమాండ్**

**-2024 నుండి పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలి**

**-చర్ల తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీల ధర్నా**

చర్ల, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): అంగన్వాడీ టీచర్లు గత రెండేళ్లుగా చేస్తున్న బి.ఎల్.ఓ (బి ఎల్ ఓ) విధుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, భవిష్యత్తులో వారిని ఈ విధులను నుండి మినహాయించాలని అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి. పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి ఐ టి యు) ఆధ్వర్యంలో చర్ల తాసిల్దార్ (ఎం ఆర్ఓ) కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జి. పద్మ మాట్లాడుతూ అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు ,2024 నుండి అంగన్వాడీలు బి.ఎల్.ఓ విధులను నిర్వర్తిస్తున్నప్పటికీ, వారికి రావాల్సిన వేతనాలు/డబ్బులు ఇంతవరకు చెల్లించకపోవడం అన్యాయమని ఆమె మండిపడ్డారు.

ఒకవైపు ఐసిడిఎస్ (ఐ సి డి ఎస్) పనులు చూసుకుంటూనే, మరోవైపు ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు వంటి పనుల కోసం అధికారులు నిత్యం ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫామ్ 6, 7, 8 పేరుతో ఒకే పనిని పదేపదే చేయిస్తూ కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో సర్వేల కోసం తిరుగుతున్న అంగన్వాడీలకు ఆటో ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు భారంగా మారాయని, ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందడం లేదని తెలిపారు. అధికారులు బెదిరింపు ధోరణి ఆపి, ఏదైనా సమాచారం కావాలంటే అంగన్వాడీ కేంద్రాల వద్దకే వచ్చి తీసుకోవాలని, ఇతర శాఖల సిబ్బందికి ఈ విధులను అప్పగించాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడీల విన్నపంపై ఎమ్మార్వో స్పందిస్తూ ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు (సి ఐ టి యు) మండల కన్వీనర్ మచ్చ రామారావు, అంగన్వాడీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పాయం రాధాకుమారి, ఎం. విజయశీల మరియు అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద కోట్ల ప్రభుత్వ భూమి కాపాడిన రెవెన్యూ యంత్రాంగం




**-బరంపేటలో 5 ఎకరాలపై అక్రమ కబ్జా భగ్నం**

**- కలెక్టర్ ఆదేశాలతో మెరుపు చర్యలు**

దుండిగల్/ బౌరంపేట్ ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారుల కుట్రలను రెవెన్యూ అధికారులు సకాలంలో అడ్డుకొని, సుమారు 100 కోట్ల విలువైన 5 ఎకరాల భూమిని రక్షించారు. అధికారుల మెరుపు చర్యలతో భూమిని స్వాధీనం చేసుకుని, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడంతో స్థానికంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

అక్రమ ప్రయత్నాల వెనుక కథ

బరంపేట పరిధిలోని సర్వే నెంబర్ 166/1లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిపై కొందరు కబ్జాదారులు కన్నేశారు.

ఎక్స్-సర్వీస్‌మెన్ కోటా పేరుతో తప్పుడు పత్రాలు సృష్టించి, అధికారులను తప్పుదోవ పట్టించి అనుకూల ఉత్తర్వులు పొందేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారాన్ని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తన బృందంతో కలిసి బహిర్గతం చేస్తూ, గతంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

బెదిరింపులు, అక్రమ కేసుల ఆరోపణలు

భూ కబ్జాను అడ్డుకున్నందుకు జీవన్ రెడ్డి అనే వ్యక్తి తమపై దాడులకు పాల్పడటమే కాకుండా, అక్రమ కేసులు పెట్టి వేధించాడని ఆకుల సతీష్ ఆరోపించారు."ప్రభుత్వ ఆస్తులను కాపాడటం మా బాధ్యత అన్నారు. బెదిరింపులు, కేసులకు మేము భయపడము. కలెక్టర్ చొరవతో నిజం గెలిచింది," అని ఆయన స్పష్టం చేశారు.

'ప్రజావాణి'లో ఫిర్యాదు -- వెంటనే స్పందన

బాధితులు ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి 'ప్రజావాణి' ద్వారా తీసుకెళ్లగా, కలెక్టర్ తక్షణమే స్పందించారు. విచారణ అనంతరం అక్రమంగా పొందిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేసి, భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు

కలెక్టర్ ఆదేశాల మేరకు దుండిగల్ ఎమ్మార్వో (వీ-ూ) సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని: అక్రమ కబ్జాలను తొలగించారు. భూమి ప్రభుత్వానిదేనని తెలిపే బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూముల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులు హెచ్చరించారు.

అధికారులకు కృతజ్ఞతలు

ఈ చర్యలో కీలక పాత్ర పోషించిన: జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి, దుండిగల్ ఎమ్మార్వోకి సామాజిక కార్యకర్త ఆకుల సతీష్, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శంగా నిలిచిన చర్య

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం చూపిన చర్యలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌కు కలెక్టర్ ఘన సన్మానం

**-న్యూ ఎరా గర్ల్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థినీ ప్రతిభ**

**-బైపీసీ ఫస్ట్ ఇయర్‌లో 438 మార్కులతో రాష్ట్రంలో మొదటి స్థానం**

**-విద్యార్థుల పట్టుదలే విజయానికి మూలం -- కలెక్టర్**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 15 ఏప్రిల్ 2026: కల్వకుర్తి పట్టణంలోని న్యూ ఎరా గర్ల్స్ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థిని షగుఫ్తా నాజ్ బైపీసీ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 440కు 438 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించింది.

ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాణావత్ సంతోష్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ షగుఫ్తా నాజ్‌తో పాటు హాజీరా ఉన్నీసా, సహస్రలను శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా గర్వపడేలా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అలాగే కళాశాల ప్రిన్సిపాల్ మన్న సత్యంను కలెక్టర్ అభినందించారు.

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన మార్గంలో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సదానందం గౌడు, మహమ్మద్ షమీ తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సీతక్క హామీ

చేవెళ్ల,ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర): పలుగుట్ట నుంచి తోలుకట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు అని టీపీసీసీ ఉపాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం మంత్రి సీతక్కను మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డు నిర్మాణానికి రూ.5.5 కోట్లు మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మల్గారి వాసుదేవ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడికెపల్లి నరసింహ, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, పీసరి గోపాల్ రెడ్డి, మల్గారి రవీందర్ రెడ్డి, సంగం మల్లారెడ్డి, మల్గారి కృష్ణారెడ్డి, పులుగుర్ల హేమంత్ రెడ్డి, గుర్రాల జంగారెడ్డి, బుల్కాపురం మల్లారెడ్డి, పోలీస్ శివకుమార్ రెడ్డి, పోలీస్ సుధాకర్ రెడ్డి, మల్గారి దామోదర్ రెడ్డి, మల్గారి శ్రీనివాస్ రెడ్డి, గౌండ్ల మల్లయ్య గౌడ్, రాళ్లగూడెం పోచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలోఉద్యోగావకాశాలు

**- యువతకు మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపు**

మందమర్రి, ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర) విదేశాల్లో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ యువతకు రాష్ట్ర ప్రభుత్వం టాంకామ్ ద్వారా అద్భుత అవకాశాలు కల్పిస్తోందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.బుధవారం మంచిర్యాలలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కీలక విషయాలను వెల్లడించారు.జర్మనీలో ఏటా 5 లక్షల ఉద్యోగాల అవసరం ఉందని, భారతీయుల కోసం ఆ దేశం ఏటా 90 వేల వీసాలు జారీ చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఏటీసీల ద్వారా రూ. 4,000 కోట్ల వ్యయం ఖర్చు చేస్తుందని, 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. టాంకామ్ ద్వారా కేవలం నాలుగు నెలల్లోనే జర్మన్ భాషా శిక్షణ అందిస్తామని, ప్రైవేట్ ఏజెన్సీల మోసాలకు గురికావద్దని తెలిపారు. విదేశాల్లో నెలకు రూ. 2 లక్షలకు పైగా జీతం పొందే అవకాశం ఉందని, యువత ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.అలాగే తెలంగాణ గిగ్ వర్కర్స్ యాక్ట్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# సురక్షిత ప్రయాణం - కుటుంబానికి భరోసా

**అయిజ ఎస్సై శ్రీనివాసరావు,**

అలంపూర్ ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ పట్టణ కేంద్రంలో అయిజ పోలీస్ శాఖ 'అరైవ్ అలైవ్ - మన కుటుంబాలకు ఒక హామీ' పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్, శ్రీకృష్ణవేణి హై స్కూల్ నందు చేపట్టింది. ఈ ప్రచారంలో భాగంగా వాహనదారులు పాటించాల్సిన ముఖ్యమైన భద్రతా నియమాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడటం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటివి ప్రాణాపాయానికి దారితీస్తాయని ఎస్సై శ్రీనివాసరావు హెచ్చరిస్తున్నారు. అలాగే వాహన సామర్థ్యానికి మించి ప్రయాణించడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరిస్తూ, సురక్షితంగా చేరుదాం - మన కుటుంబాలకు ఒక హామీ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా పోలీస్ యంత్రాంగం కోరుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయిజ మండల ఎంఈఓ, మండల ఎంపీడీవో , జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ సిబ్బంది, కృష్ణవేణి హై స్కూల్ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, ఏబీవీపీ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ అభివృద్ధి

-11వ వార్డులో సీసీ రోడ్ పనులకు శ్రీకారం

-అన్ని వార్డుల సమస్యల పరిష్కారానికి కృషి

చైర్‌పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 15 ఏప్రిల్ 2026: కల్వకుర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు. మున్సిపాలిటీ 11వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్ పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్లు రామకృష్ణ, నాజీయా మక్బుల్, కాలనీవాసులు పాండు రంగారెడ్డి, ఆంజనేయులు, శేఖర్ రెడ్డి, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

## నేడు మర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో 'ప్రజా పాలన ప్రగతి నివేదిక' సమావేశం

- ఇంచార్జ్ ఎంపిడీవో శ్రీనివాస్

మర్పల్లి ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):మండల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల' కార్యక్రమంలో భాగంగా గురువారం కీలక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఇంచార్జ్ ఎంపిడీవో శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10.00 గంటలకు ఈ మండల సభ ప్రారంభం అవుతుందన్నారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల నివేదికలను సమర్పించనున్నార నీ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, యువజన సంఘం నాయకులు, వార్డ్ మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. గత 99 రోజుల్లో గ్రామాల్లో జరిగిన ప్రగతిని, ప్రజలకు అందిన సేవలను

## చిన్నారులచే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన...



బోధన్, ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర) : 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగశీగా బోధన్ పట్టణంలో బుధవారం అరైవ్–అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విజయ సాయి హై స్కూల్ విద్యార్థులచే ట్రాఫిక్ రూల్స్ అవగాహన చేపట్టారు. అంబేద్కర్ జంక్షన్ దగ్గర మానవ హారం ఏర్పాటు చేసి ప్రమాణం చేయించారు. అదే విధంగా జంక్షన్ లో రెయిన్ బో స్కూల్ పిల్లలచే ప్లేకార్డులు పట్టుకొని అంకుల్, అన్నా హెల్మెట్ పెట్టుకోవాలి, మీ కుటుంబం ఎదురుచూస్తుందని ప్రదర్శిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, విజయసాయి హైస్కూల్ మేనేజర్ చక్రవర్తి, ఫైర్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ భాస్కర్ చారి, పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కు చెందిన జర్నలిస్ట్ ఆరె శరత్‌కు ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డు

- మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన ప్రముఖ పాత్రికేయుడు ఆరె శరత్‌కు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ జర్నలిస్ట్, దళిత రత్న అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మంగళవారం రాత్రి ఈ అవార్డును ప్రదానం చేశారు. గత పదేళ్లుగా జర్నలిజం రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న శరత్ సామాజిక న్యాయం, దళితుల హక్కులు, గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు, సామాన్య ప్రజల కష్టాలను తన కలంతో వెలుగులోకి తీసుకువస్తూ ప్రజా స్వరంగా నిలుస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా శరత్ ఈ అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆరె కిశోర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి అవార్డు అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే తనకు సహకరించిన



జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజులకు ఆరె శరత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను శరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ శరత్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా జర్నలిజం చేస్తూ భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలు అందుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

- 400 మందికి భోజన పంపిణీ

- దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు విస్తరణ

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 15 ఏప్రిల్ 2026: సామాజిక సేవా కార్యక్రమాలకు చిరునామాగా లయన్స్ క్లబ్ కల్వకుర్తి పేరు గడిచిందని పలువురు ప్రశంసించారు. లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ బచ్చు రామకృష్ణ జన్మదినం సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ చేపడుతున్న "మీల్స్ ఆన్ వీల్స్" కార్యక్రమంలో భాగంగా పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బస్టాండ్‌కు వచ్చి వెళ్లే సుమారు 400 మంది ప్రయాణికులకు భోజనం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చిగుల్లపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దాతల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బచ్చు రామకృష్ణ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాసా శేఖర్, మాజీ కోశాధికారి గోవిందు శ్రీనివాస్, అప్పాయిపల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి దారమోని గణేష్, పాలకూర్ల రవిగౌడ్, మేకల శ్రీనివాస్, శివ జగదీశ్వర్, జూలూరు ప్రకాష్, డాక్టర్ వెంకటస్వామి, గుగ్గిల శంకర్, పాత్రికేయులు వెంకటేష్, రామకృష్ణ, రహీం, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ఏప్రిల్ 15 ( విజన్ ఆంధ్ర) : తుంగతుర్తి మండలంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరారు. ఇంకా ప్రారంభం కాని కేంద్రాలను కూడా తక్షణమే ప్రారంభించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో అకాల వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైస్ మిల్లులను కేటాయించి, బస్తాలు సరఫరా చేసి, లారీల ద్వారా ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రవాణా చేసి, మిల్లుల వద్ద ఎలాంటి తరుగు కోతలు లేకుండా స్వీకరించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదు మూడు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే ఐకేపీ కేంద్రాల్లో రైతులకు తాగునీటి, టెంట్ సౌకర్యాలు



కల్పించాలని, కొనుగోలు కేంద్రాలు మరియు మిల్లుల వద్ద ఎలాంటి దోపిడీ జరుగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు తునికి సాయిలు, గోపగాని రమేష్, గోపగాని వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్గి ఉండాలి



### – అగ్ని మాపక కేంద్ర అధికారి ప్రభాకర్

కొడంగల్, ఏప్రిల్ 15( విజన్ ఆంధ్ర ):అగ్నిమపాక వారోత్సవలలో భాగంగా అగ్ని ప్రమాదాలపై కొడంగల్ బస్టాండ్ లోని ప్రయాణికులకు ఫైర్ సిబ్బంది. అవగాహన కల్పించారు. కొడంగల్ పట్టణంలో ని ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం ప్రయాణికులకు అగ్ని ప్రమాదాలపై అగ్నిమపాక కేంద్ర అధికారి పి. ప్రభాకర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు సత్వర అప్రమత్తత గూర్చి ప్రజలకు వివరించారు. అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఫైర్ ఎక్టిన్విషర్స్ ని ఎలా వాడాలో వివరంగా చూపించారు.అగ్ని ప్రమాదానికి ముందు తీయనుకోవాల్సిన జాగ్రత్తలను అలాగే వంట గ్యాస్ వినియోగించే సమయాల్లో జరిగే ప్రమాదాలపై ముందస్తు నివారణ జాగ్రత్తలపై సూచించారు.ఈ కార్యక్రమంలో అగ్ని మపాక సిబ్బంది, ఆర్టీసీ ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ ఉప మండలంలో హిందూ సమ్మేళన కరపత్ర ఆవిష్కరణ



హిందూ సమ్మేళన నిర్వాహక సమితి – కొడంగల్ ఉప మండలం ఆధ్వర్యంలో తేదీ:17-04-2026 శుక్రవారం సాయంత్రం 5:00 గంటలకు స్థలం:- రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్విస్తున్నటు ఇట్టి కార్యక్రమానికి కొడంగల్ మరియు పరిసర గ్రామ హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమ్మేళనం విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సమితి అధ్యక్షులు డా,,రవీందర్ యాదవ్ గారీ చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు జనార్ధన్ రెడ్డి, ఆనంద్ లాహోటి, గౌరి శంకర్, గోపి కిషన్, రాజేశం , పవన్ లాహోటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లగచర్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 365 జయంతి



వికారాబాద్ జిల్లా దుద్యాల మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 365 జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువకులు అంబేద్కర్ గురించి న్యాయవ్యవస్థనిగా సంఘసంస్కరణగా ప్రజాసేవనుకునిగా రాజ్యాంగంలో రచించాడు ఓటు గురించి గానీ సమానత్వం గురించి గానీ యువకులు అంబేద్కర్ గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ గారు టిఆర్ఎస్ యువజన నాయకులు సురేష్ బిజెపి జనరల్ సెక్రెటరీ మణికంఠ గౌడ్ వార్డ్ నెంబర్లు విష్ణువర్ధనం మాదారప్ప శ్రీనివాసు, కృష్ణ ఉపసర్పంచ్ మహేష్ సర్పంచి వెంకటరాములు గౌడ్ గ్రామంలోని యువకులు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్తల శేఖర్ గ్రామం లోని పెద్దలు అందరు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# సమాజసేవలో ప్రతి ఒక్కరు ముందుండాలి

### - ఎస్ ఐ ఉదయ్ కిరణ్



జన్నారం, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : సమాజసేవ లో ప్రతి ఒక్కరు ముందుండాలని జన్నారం ఎస్ఐ ఉదయ్ కిరణ్ అన్నారు. బుధవారం రోజున మండ లకేంద్రంలోని ధర్మారం చౌరస్తాలో పద్మశాలి సం ఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండుటెండల్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప దృశాలి సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పా టు చేయడం చాలా మంచి విషయామని అన్నారు .మానవసేవను మించిన భాగ్యం మరొకటిలేదని ప్రతి ఒక్కరు సమాజసేవలో ముందుండాలని సూ చించారు. ఇలాంటి కార్యక్రమాలలో పోలీసులను భాగస్వాములు చేయడం అభినందనీయమని అ దేవిధంగా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే కా ర్యక్రమాలలో సైతం మీరందరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఎప్పుడు ఎలాంటి సమస్య వ చ్చినా నేరుగా వచ్చి తనను కలిస్తే సమస్య పరి ష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పద్మశాలి సంఘ సభ్యులు ఎస్ఐ ని శా లువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశా లి సంఘం మండల అధ్యక్షులు చెట్ పెల్లి గంగ య్య, పట్టణ అధ్యక్షులు చెట్ పెల్లి కృష్ణ, ఉ పాధ్య క్షుడు కందుల రమేష్, పోనకల్ మాజీ సర్పంచ్ జ క్కు భూమేష్, ఉపసర్పంచ్ అప్పాల జలపతి, మా ర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఫసిఉల్లా, ప్రశాం త్, సాంబరి అంజన్న, అయ్యోరు శ్రీనివాస్, రాజ మౌళి, దుస రాము, బాలిన రాము,నరేందర్, వేణు, శ్రీని వాస్, బుచ్చయ్య, గౌనె సత్యం,రంజిత్, రమేష్, లచ్చన్న, బుచ్చన్న, గంగాధర్ తదితరులు పాల్గొ న్నారు.

# మైనర్లు వాహనాలు నడుపుతే కఠిన చర్యలు



అలంపూర్ ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర) : అయిజ మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం రోడ్డు భద్రత వారోత్సవాలలో సందర్భంగా వాహనదారులకు హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ. కిరణ్ మాట్లాడుతూ , వాహనం నడుపుతున్న వ్యక్తి వెనక్కు కూర్చున్న వ్యక్తి ఇద్దరు కూడా హెల్మెట్ ధరించాల్సిందే అని ఆన్సర ఈ మధ్యకాలంలో మైనర్లు వాహనం నడపడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున తల్లిదండ్రులు కూడా మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల మనకి మనమే ప్రమాదాలు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మనం మొబైల్ ఫోన్లకు పౌచ్ ఎలా అయితే వేసుకుంటాము అలానే మన తలకు హెల్మెట్ పెట్టుకోవాలని, ఆ మొబైల్ ఫోన్ పోతే తిరిగి తెచ్చుకోగలం కానీ ప్రాణం పోతే ఎవరు కూడా తెచ్చుకోలేం ఆ కుటుంబం రోడ్డున పడుతున్నద అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి మద్యానికి దూరంగా ఉండి వాహనాలను నడపాలని తెలియజేశారు.

మైనర్ నడిపి ప్రమాదం చేస్తే, ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెల్లదు.ప్రమాదంలో ఎవరైనా చనిపోతే, యజమానిపై ఐపిసి. సెక్షన్ల కింద కేసు కూడా పెడతారు. జువైనల్ జస్టిస్ బోర్డ్ ముందు మైనర్‌ను హాజరుపరచాల్సి ఉంటుందని తెలిపారు.రోడ్డు భద్రత, హెల్మెంట్, ట్రాఫిక్ నిబంధన, ఓవర్టేక్ తధితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు.మైనర్లకు అనుభవం, రోడ్డుపై అవగాహన తక్కువ. వేగం, నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అందుకే తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉంటుందని, వాహనాలు ఇవ్వొద్దని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, రమణ, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గోబెల్స్ ప్రచారాన్ని ఖండించిన సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ ప్రచారాలపై బహిరంగ విచారణకు సవాల్

తుంగతుర్తి ఏప్రిల్ 15 ( విజన్ ఆంధ్ర ) : తుంగతుర్తి, ఏప్రిల్ 15: సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ పార్టీపై ప్రతిఘటన పార్టీ చేస్తున్న గోబెల్స్ ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య పేర్కొన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పేర్ల నాగయ్య మాట్లాడుతూ, సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ పార్టీ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలో పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేని కొందరు తప్పుడు ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

సిపిఐ (ఎం-ఎల్) ప్రతిఘటన పార్టీ తమపై వర్గ సంకర రాజకీయాలు చేస్తున్నారని, కుహనా విప్లవకారులమని, తమ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నామని ఆరోపిస్తూ పలు ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతున్నారని అన్నారు. అయితే ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, వాస్తవాలకు విరుద్ధమని స్పష్టం చేశారు.ప్రజలతో సంబంధం లేకుండా కార్యకర్తలు కూడా లేని పార్టీ తమపై ఆరోపణలు చేయడం ఆశ్చర్యకరమని అన్నారు. “మా పార్టీ కార్యకర్తలు లేని ప్రాంతాల్లో మేమెలా దూషణలకు పాల్పడగలం?” అని ప్రశ్నించారు.



తాము చేస్తున్న ఆరోపణలపై వారం రోజుల్లో బహిరంగ విచారణకు సిద్ధం కావాలని ప్రతిఘటన పార్టీకి సవాల్ విసిరారు. లేకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు వారు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు

## 99 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాం

అందోల్ ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం 99 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మానవహారం నిర్మించడం జరిగింది.రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తమ నడవడి ఎలా ఉండాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సై శంకర్ అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రతపై డ్రాయింగ్ పోటాపోటీ నిర్వహించి ప్రోగ్రాంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్లు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు